మానవ సంబంధాల్లో
తరుచూ జరిగే పొరపాటు:
ఎదుటివారు చెప్పేది
సగం వినడం
అందులో సగం అర్థంచేసుకోవడం
అసలేమీ ఆలోచించకుండా
పదిరెట్లు ప్రతిస్పందించడం

నిజాలు నిర్భయంగా చెప్పే
# చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 06 మంగళవారం, జనవరి 06, 2026 , పేజీలు - 12 వెల : 2/-

- వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగం
- పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల్లో స్పందన అంతంత మాత్రమే
- మండలిలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి



## రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి
# సోలార్ పవర్

హైదరాబాద్,**జనవరి 05** రాష్ట్రంలో సోలార్ పవర్‌ను విస్తృతంగా అందుబాటులోకి తీసుకు రావాలన్న దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గృహ అవసరాలకే కాకుండా వ్యవసాయ రంగానికి కూడా సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. శాసన మండలిలో ఈ అంశంపై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకానికి ప్రజల నుంచి అనుకున్నంత స్థాయిలో స్పందన రావడం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉచిత విద్యుత్ అందిస్తున్న నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్ కోసం ఇంటి మీద రూఫ్ ఏర్పాటు చేయాల్సి రావడం కూడా ప్రజలు వెనకడుగు వేయడానికి కారణమవుతోందని చెప్పారు. పీఎం కుసుమ్ పథకాన్ని మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కొడంగల్, బోనకల్ మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా సోలార్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత సబ్సిడీ అందుతుందని, మొత్తం పథకం వ్యయం సుమారు రూ.519 కోట్ల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్కో నోడల్ ఏజెన్సీగా పనిచేస్తోం దన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 లక్షల కుటుంబాలకు మిగతా2లో...

## ప్రధాని మోడీతో
# యోగి భేటీ

**- యూపీ రాజకీయాలపైనే ఇరునేతల చర్చలు?**



**న్యూఢిల్లీ,జనవరి 05 :** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఆయన నివాసంలో సోమవారంనాడు కలుసుకున్నారు. ప్రధానంగా యూపి రాజకీయాలపైనే వీరిద్దరు చర్చించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ, 2027లో జరుగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు చర్చించారు. ఉత్తరప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలపై కూడా ఉభయ నేతలు చర్చించినట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా యోగి ఆదిత్యనాథ్ కలుసుకుంటారు.

ఉత్తరప్రదేశ్‌లో మంత్రివర్గ విస్తరణ జరుగునుందనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగతా2లో...

## అమెరికా దాడితో 40 మంది పౌరుల మృతి

**విద్యుత్ వ్యవస్థ దెబ్బ తినడంతో పలుచోట్ల అంధకారం**

**వెనెజువెలా అధికార వర్గాలు వెల్లడి**




## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం



హైదరాబాద్,**జనవరి 05 :** ఐనవోలు మల్లికా ర్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రు లు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.



## దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

**- శబరిమల బంగారం మాయం కేసులో సుప్రీం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,జనవరి 05 :** శబరిమల బంగారం తాపడాల కేసులో సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేవుడినీ వదిలిపెట్టలేదంటూ ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్ పిటిషన్‌ను మిగతా2లో...

## కవిత వ్యాఖ్యల ఆధారంగా
# చర్యలు తీసుకోవాలి

**రేవంత్ రెడ్డికి బిజెపి అధ్యక్షుడి సూచన**

**పార్టీ పెట్టాలనుకోవడం ఆమె వ్యక్తిగతం అని వ్యాఖ్య**



హైదరాబాద్,**జనవరి 05 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపించే అంశం ఆమె వ్యక్తిగతమని టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ.. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛ అందరికీ ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, హరీష్‌రావు, కేటీఆర్‌పై కవిత ఆరోపణల ఆధారంగా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకు మిగతా2లో...



## కవిత పార్టీ.. తెలంగాణ జాగృతి

**మీడియా సమావేశంలో ప్రకటన**

**హైదరాబాద్,జనవరి 05 :** ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. మిగతా2లో...

## పోలవరం- నల్లమల్ల సాగర్
# ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

- ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జనవరి 05 :** పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును మిగతా2లో...

## మహిళా సాధికారితకు
# పెద్దపీట

- మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి
- ఉచిత బస్సుతో మహిళలకు దక్కిన భరోసా
- ప్రతి మహిళను సభ్యురాలుగా చేర్చాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం వడ్డీలేని రుణాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో సీతక్క సమాధానం



హైదరాబాద్,**జనవరి 05** మహిళా సాధికారతకు సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధికి మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట



**న్యూఢిల్లీ,జనవరి 05 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది.

మిగతా2లో...

# పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయ వాదులతో సమావేశం అవుతామని వెల్లడిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ- గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొ చ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు- రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో విస్తృతంగా అందుబాటులోకి సోలార్ పవర్

(మొదటి పేజీ తరువాయి)

ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అదేవిధంగా 20 లక్షల విద్యుత్ కనెక్షన్లను పీఎం సూర్య ఘర్ పథకంతో అనుసంధానం చేయాలనే అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి చర్చించామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు పొలాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉన్నప్పటికీ, లీజు భూముల్లో ఈ సదుపాయం కల్పించలేమని కేంద్ర నిబంధనలు స్పష్టం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఈ కారణంగా రైతులు కూడా పీఎం కుసుమ్ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదన్నారు. అయినప్పటికీ సాధ్యమైనంత వరకు ఈ పథకాలను అమలు చేసి సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ సభ్యులు సహకరించాలని కోరారు. 'ట్రాన్స్ ఫార్మర్స్, వ్యవసాయ పంపు సెట్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. 3,48,462 మంది దరఖాస్తు చేసుకున్నారు. 75 పైచిలుకు ట్రాన్స్ ఫార్మర్స్ మంజూరు చేశాం. విద్యుత్ శాఖలో చాలా సంస్కరణలు తీసుకు వచ్చాము. 1912 కు ఫోన్ చేస్తే ఎలక్ట్రిక్రల్ అంబులెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తారు. అడిగిన వారికి ట్రాన్స్ ఫార్మర్స్ ఇస్తున్నాం. గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో ప్రజా బాట నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ఏడాది 56807 బూటఇ పరిధిలో కొత్త కనెక్షన్లు, ఎన్పిడీసీఎల్లో 41 086 కనెక్షన్లు.. మొత్తంగా 97893 కొత్త కనెక్షన్లు ఇచ్చాము. ఈ ఏడాదిలో మరో 20 వేల కొత్త కనెక్షన్లు ఇస్తాం. రాష్ట్రంలో ట్రాన్స్ ఫార్మర్స్ కొరత లేదు' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

# మహిళా సాధికారితకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపీట వేస్తూ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న లేవనెత్తగా.. మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ప్రతి మహిళ ఎస్‌జీహెచ్ సభ్యురాలుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని వెల్లడించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి పండు ముదుసలి వరకు మహిళా సంఘం సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 250 ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేశామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. క్యాంటీన్ల నిర్వహణ, పెట్టుబడి కోసం స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు 10 రోజులపాటు హైదరాబాద్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 130 క్యాంటీన్లు చేసినట్లు వివరించారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఇది మహిళలకు భద్రతతో పాటు ఆర్థికంగా ఉపశమనాన్ని కలిగించే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళల రోజువారీ జీవనాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి సీతక్క చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అవసరమైన అవకాశాలు, వనరులు కల్పిస్తూ వారి ఆర్థిక బలాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 15 సంవత్సరాలు దాటిన బాలికల నుంచి వృద్ధ మహిళల వరకు అందరినీ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని తెలిపారు. ఈ విధంగా మహిళలందరినీ ఒక వ్యవస్థలోకి తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యాంగ మహిళల కోసం ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. వీరి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి.. వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే సోమవారం కూడా బీఆర్ఎస్ సభకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. శాసనసభ, శాసనమండలి సమావేశాలకు హాజరుకావొద్దని బీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. సభలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వటంలేదని.. అందుకు నిరసనగా బీఆర్ఎస్ అసెంబ్లీని బహిష్కరించిన విషయం తెలిసిందే.

# అమెరికా దాడితో 40మంది పౌరుల మృతి

**వాషింగ్టన్,జనవరి 05 :** వెనెజువెలాపై అమెరికా సైన్యం చేసిన దాడిలో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా వెనెజువెలాకు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. మృతుల్లో సైనికులతో పాటు సాధారణ పౌరులు కూడా ఉన్నారని చెప్పారు. వెనెజువెలాపై భారీ దాడి అనంతరం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను అదుపులోకి తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. కాగా, వెనెజువెలాపై చేసిన దాడిలో తమవైపు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. కేవలం కొద్దిమంది మాత్రమే గాయపడ్డారని తెలిపారు. ఇది అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ అని పేర్కొన్నారు. మనవైపు ప్రాణనష్టం లేకుండా ఇంత పెద్ద ఆపరేషన్ పూర్తి కావడం ఆశ్చర్యకరమని వ్యాఖ్యానించారు. ఈ దాడిలో అనేక విమానాలు, హెలికాప్టర్లు, ఫైటర్ జెట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. సాధారణంగా చొరబడలేని ప్రాంతాల్లోకి ప్రవేశించి, ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించామని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే అమెరికా లక్ష్యమని ట్రంప్ స్పష్టం చేశారు.వెనెజువెలా దేశంపై దాడి చేసి అధ్యక్షుడు నికొలస్ మదురో, అతని భార్య సిలియా ఎ÷-లోరస్‌ను అగ్రరాజ్యం అమెరికా బందీగా పట్టుకుని న్యూయార్క్ నగరానికి తీసుకుపోయిన క్రమంలో ఆ దేశ రాజధాని కారకాస్, పొరుగున ఉన్న నగరాల్లో తీవ్ర భయం, ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఆహారం కోసం పెద్దయెత్తున ప్రజలు బారులు తీరారు. పలు చోట్ల అంధకారం అలముకుంది. ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అన్న భయంతో చాలామంది ఇండ్లకే పరిమితమై పోయారు. చాలా సూపర్‌మార్కెట్లు మూతపడ్డాయి. తెరిచి ఉంచిన చిన్నచిన్న దుకాణాల వద్ద 500-600 మంది బారులు తీరారు. ముఖ్యంగా ముందు జాగ్రత్తగా బ్రెడ్ దుకాణాల వద్ద జనం పెద్దయెత్తున చేరుకున్నారు. అలాగే మందుల షాపుల వద్ద కూడా ప్రజలు ఎక్కువగా కన్పించారు. ఔషధాలతో పాటు అక్కడ అమ్మే కేన్‌డ్ ఫుడ్‌ను వారు కొనుగోలు చేయడం కన్పించింది. ప్రజలు తమ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల చార్జింగ్ కోసం ఎగబడ్డారు. కాగా, అక్కడ స్వల్ప సంఖ్యలో ఉన్న భారతీయ కమ్యూనిటీ కోసం భారత ఎంబసీ ఒక వాట్సాప్ గ్రూప్‌ను సృష్టించింది. దాని ద్వారా భారతీయులకు ఎప్పటికప్పుడు సూచనలు, ఆదేశాలు అందజేస్తున్నది. మెరికా దాడుల్లో పవర్ గ్రిడ్స్ దెబ్బ తినడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్తు లేక అంధకారం అలముకుంది.

# మాతృభాషే మన శ్వాస కావాలి

**అమ్మ భాషను మరచిపోవడం సరికాదు**

**తెలుగు మహాసభల్లో వెంకయ్యనాయుడు**



**గుంటూరు,జనవరి 05** తెలుగు భాష సజీవంగా ఉంచేందుకు ఎంతో మంది కృషి చేశారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కొనియాడారు. మనమంతా తెలుగువారమై ఉండికూడా తెలుగు మాట్లాడక పోవడం సరికాదన్నారు. తెలుగు అమ్మ భాషని అన్నారు. గుంటూరులో మూడో తెలుగు మహాసభల్లో ఆయన పాల్గొన్నారు. గొప్పవారంతా తమ మాతృభాషలో చదువుకొనే ఉన్నత స్థానాలకు చేరుకున్నారని వెంకయ్యనాయుడు తెలిపారు. రామాయణ కాలంలోనూ తెలుగు భాష ఉందని ఇటీవల కొన్ని ఆధారాలను గుర్తించారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. 'నన్నయ్య, తిక్కన్న, వేమన, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, గిడుగు రామ్మూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, ఎన్టీ రామారావు, రామోజీరావు.. ఇలా చాలా మంది మహనీయులు తెలుగు భాష ఉన్నతి కోసం శ్రమించారు. తెలుగువారు అయ్యుండి తెలుగు మాట్లాడకపోతే ఏదో లోపం ఉన్నట్లే లెక్క. అమ్మ అంటే అంతరాళం నుంచి వస్తుంది. అదే మమ్మీ అంటే నోటి నుంచి మాత్రమే వస్తుంది. మాతృభూమిని, మాతృదేశాన్ని, మాతృమూర్తిని మరచినవారు పరిపూర్ణ మానవుడు కాదు. ఈతరంలో తెలుగు భాష నేర్చుకోవాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. గుడి, బడి, అమ్మ ఒడిలో మాతృభాషనే మాట్లాడాలన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కూడా మాతృభాషలోనే చదువుకున్నారు. మాతృభాషను మరిచిపోతే శ్వాస పోయినట్టే. తెలుగు భాషను కాపాడుకోవాలంటే తెలుగులో మాట్లాడితే చాలు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు చేసిన త్యాగాన్ని గుర్తించాలి. ఇతర దేశాల్లో సాంకేతిక విద్య, ఇతర విద్యా కోర్సులు వారి మాతృభాషలోనే ఉంటున్నాయి. మన దేశంలోనూ ప్రధాని మోదీ మాతృభాషలోనే సాంకేతిక కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. స్థానిక ప్రభుత్వాలు కూడా మాతృభాషలోనే ఉత్తర్వులు ఇవ్వాలి. తెలుగు రాష్ట్రాల్లో పరిపాలనా భాషగా తెలుగు అమలు చేయాలి. న్యాయస్థానాల్లో తెలుగు భాషను అమలు చేస్తే చాలా బాగుంటుందని వెంకయ్య నాయుడు తెలిపారు.

# ప్రధాని మోడీతో యోగి భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో రాష్ట్ర మంత్రిమండలి విస్తరణ, సంస్థాగత మార్పులు అనేవి ప్రస్తుతం పార్టీ ఎజెండాలో ఉన్నాయి. జనవరి 14-15లో మకర సంక్రాతి పర్వదినం పూర్తి కాగానే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయి. దీంతో పాటు కమిషన్లు, బోర్డులు, కౌన్సిల్స్‌కు కూడా రాజకీయ నియామకాల ప్రక్రియ త్వరలో చేపడతారు. ఇటీవల కాలంలో బీజేపీలో పలు ఆసక్తికర మార్పులు చోటుచేసుకున్నాయి. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్‌ను ఇటీవల ఎన్నుకోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌదరిని ఎన్నుకున్నారు. ఆ పదవికి పంకజ్ చౌదరి ఒక్కరే నామినేషన్ వేశారు. దీనికితోడు పలువురు బీజేపీ బ్రాహ్మణ ఎమ్మెల్యేలు లక్నోలో కొద్దిరోజుల క్రితం పీఎన్ పాథక్ నివాసంలో సమావేశం కావడం ఆసక్తికరమైంది. కమ్యూనిటీ ఫీస్ట్ (సహభోజ్) కోసం 40 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, గత డిసెంబర్ 30న యోగి ఆదిత్యనాథ్ లక్నో నివాసంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. మంత్రివర్గంలో ఎవరిని తీసుకోవాలనే దానిపై సమావేశంలో చర్చ జరిగింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వంతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వంలో ప్రస్తుతం ముఖ్యమంత్రితో కలిపి 54 మంది మంత్రులున్నారు. గరిష్టంగా 60 మందిని మంత్రివర్గంలో తీసుకోవచ్చు. 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే చివరి మంత్రివర్గ విస్తరణ కావచ్చని చెబుతున్నారు.

# దేవుడిని కూడా వదలకపోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

కొట్టివేసింది. కనీసం దేవుడు, ఆలయం జోలికివెళ్లకుండా ఉండాల్సిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో శంకర్‌దాస్ కూడా బాధ్యులేనని పేర్కొంది. ప్రముఖ శబరిమల ఆలయంలో బంగారం అదృశ్యం వ్యవహారంపై దర్యాప్తు జరుగుతోంది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్టో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని కేరళ హైకోర్టుకు సిట్ వెల్లడించింది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్టోప్లేట్రింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత అదృశ్యమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి దానిని ప్రైవేటుగా మళ్లించాడని ఆరోపించింది. ఎలక్టోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు ఇప్పటికే బంగారం అప్పగించాడు.ఈ కేసు విచారణలో భాగంగా గతంలో బోర్డు మాజీ సభ్యుడు శంకర్‌దాస్‌పై కేరళ హైకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. నేరపూరిత కుట్ర ఆరోపణల నుంచి తప్పించుకోలేరని మండిపడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తనకు వ్యతిరేకంగా ఉన్న తీవ్ర వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ తాజాగా అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే న్యాయస్థానం ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఇక ఈ కేసులో దర్యాప్తు పూర్తిచేయడానికి సిట్‌కు కేరళ హైకోర్టు మరో ఆరువారాల గడువు ఇచ్చింది. జనవరి 19న ప్రత్యేక దర్యాప్తు బృందం మధ్యంతర నివేదికను న్యాయస్థానానికి సమర్పించనుంది.

# కవిత పార్టీ..తెలంగాణ జాగృతి

(మొదటి పేజీ తరువాయి)

కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా అవతరించనుందని కవిత ప్రకటించారు. రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తానన్నారు. ఇంటి పార్టీ నుంచి అవమాన భారంతో బయటకు వస్తున్నానని.. గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతామన్నారు. సమస్యలపై పోరాడుతామన్నారు. రాజకీయాల్లో మార్పు తెచ్చే వేదికగా జాగృతి అవతరిస్తుందన్నారు కవిత. అంతకుముందు శాసనమండలిలో మాట్లాడిన కవిత కన్నీటిపర్యంతం అయ్యారు. ఇదే తన చివరి ప్రసంగం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఓ వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని, బలమైన శక్తిగా తిరిగి చట్టసభలకు వస్తానంటూ కవిత చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. అయితే, ఎమ్మెల్సీ కవిత తాజా వ్యాఖ్యలతో ఆమె కొత్త పార్టీపై కొన్ని నెలలుగా సాగుతున్న ప్రచారానికి తెరపడింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించా రంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎస్ఎల్పీలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. రాధాకిషన్‌రావు, హరీశ్‌రావులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో గతంలో దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసినట్లు జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు కూడా చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హరీశ్‌రావు అదే ఏడాది డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం.. ఆ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ గత ఏడాది మార్చి 20వ తేదీన ఆదేశాలిచ్చింది. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ జూన్ 18న సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ పిటిషన్లను కొట్టివేసింది.

# కవిత వ్యాఖ్యల ఆధారంగా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన ఆధారాలు ఇవ్వడానికి కవిత సిద్ధంగా ఉన్నా.. చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందం కుదిరిందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతోంది.. సీఎం రేవంత్‌రెడ్డేనని బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటే అనడం ఎమ్మెల్సీ కవిత అవగాహనా లోపమని తెలిపారు. సోమవారం నాడు శాసన మండలికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. మండలిలో తనది ఇదే చివరి ప్రసంగమని కన్నీరు పెట్టుకున్నారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని..

బలమైన శక్తిగా తాను మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తన రాజకీయ భవిష్యత్‌తోపాటు తాను ఎదుర్కొన్న పరిస్థితులు, బీఆర్ఎస్ పార్టీపై కవిత హాట్ కామెంట్స్ చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఈ సందర్భంగా కవిత విజ్ఞప్తి చేశారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం




**చర్చ, సత్తుపల్లి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వెనిజుల దేశంపై అమెరికా అర్ధరాత్రి పూట యుద్ధం చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కాకర్లపల్లి సెంటర్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ నిరసన తెలియజేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడిశరత్ మాట్లాడుతూ అమెరికా దేశం వెనుకబడ్డ దేశాలపై, అధిక ఖనిజాలు ఉన్న, చమురు సంపద ఉన్న వెనిజులని ఆక్రమించడం కోసం సంపదపై ఆధిపత్యం కోసమే దాడులను చేస్తూ యుద్ధాలకు పాల్పడుతూ ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడానికి చేస్తున్న సామ్రాజ్యవాదం ప్రత్యేకంగా పోరాడాలని,వెనుజుల దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో, తన భార్యను అమెరికా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ ఆధిపత్యానికి వ్యతిరేకంగా వెనుజుల ప్రజల కు అండగా నిలబడదామనిఅన్నారు అలాగే భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గాంటనారాయణ, మణికల వెంకటేశ్వర్లు, పాకాల ప్రకాష్ రావు, ఉప్పువ్వ వెంకటేశ్వరావు, సంజీవరావు, నాగరాజు, సత్తిబాబు, వెంకటేశ్వరావు , ఈశ్వచారి తదితరులు పాల్గొన్నారు.

# 7.4 కేజీల గంజాయి పట్టివేత..



**చర్చ, పాల్వంచ:** ఒరిస్సా నుంచి పాల్వంచకు బైక్‌పై తీసుక వస్తున్న 7.4 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సోమవారం పట్టుకున్నారు. పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం పంచాయతీ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఎస్సై శ్రీహరి రావు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. నిందితుల నుంచి 7.4 కేజీల గంజాయితో పాటు బైక్‌ను మూడు సెల్ ఫోన్లను ముగ్గురు వ్యక్తులను పాల్వంచ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ కేసులో గొల్లపల్లి చిరాకుపల్లి కి చెందిన సాంబశివరావు, భూక్య శ్రీహరి, పోతుల చిన్న లను అరెస్టు చేసి స్టేషన్‌లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న టీమ్‌ను ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రావు, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఏఈఎస్ తిరుపతి అభినందించారు.
పట్టుకున్న గంజాయి విలువ రూ. 3.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.

# ఘనంగా గ్రేస్ ప్రార్ధనా మందిరం పాలడుగు 16వ వార్షికోత్సవం


- వృద్ధులకు,మానసిక వికలాంగులకు అల్పాహారం వితరణ



**చర్చ: వైరా :** అల్పాహారం మహోపకారమనిపాస్టర్ మోదుగు వినోద్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో గల గ్రేస్ ప్రార్ధన మందిరం నందు 16 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.దేవుని చిత్తము జరిగించు వారు నిరంతరము నిలుస్తారని దైవ సేవకులు తెలియజేశారు.అనంతరం మందిర వార్షికోత్సవ సందర్భంగా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలో గల వృద్ధులకు, బోనకల్ లో గల వృద్ధులకు, శాంతి నిలయం లో గల మానసిక వికలాంగులకు అల్పాహారం వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షంచారు. వృద్ధుల యొక్క ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వృద్ధులను సొంత బిడ్డలుగా చూసుకోవాలని నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రేస్ ప్రార్ధన మందిరం పాలడుగు సభ్యులు పాల్గొన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బొమ్మల కొలువు వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్
- చుండూరు కోటేశ్వరావు ప్రిన్సిపాల్ వాణి



**చర్చ: వైరా :** సంక్రాంతి సంబరాలలో భాగంగా ధనుర్మాసంలో ఈరోజు మంచి రోజు సందర్భంగా వాణి వివేకనంద విద్యాలయంలో బొమ్మల కొలువును ఘనంగా ఏర్పాటు చేశారు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనేక రకాల బొమ్మలను తీసుకొని వచ్చి టీచర్స్ సహకారంతో సరస్వతి అమ్మవారి దగ్గర అద్భుతమైన రీతిలో బొమ్మలను పెట్టడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు ,వాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులలో భక్తి భావాన్ని పెంపొందిస్తూ ఈ యొక్క బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం జరిగిందని సరస్వతి అమ్మవారి ఆశీర్వాదాలతో విద్యార్థులందరికీ చదువుపై ఏకాగ్రత కలిగి ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మా విద్యార్థులందరికీ మంచి జరగాలని వారు తెలియజేశారు అనంతరం విద్యార్థులందరినీ పూలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం

- గ్రామ స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం...
- సమావేశంలో మహిళా సాధికారతపై చర్చ...
- మహిళా స్థానాలలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం








**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** గ్రామ స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకురాలు కష్టపడాలని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాయంలో జరిగిన సమీక్ష సమావేశంలో రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, మహిళా సాధికారత పై పార్టీ మహిళా నేతలతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లాలో మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ప్రచారం చేయాలని, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులకు టికెట్స్ ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో నామినేటెడ్ పోస్టుల భర్తీలో కూడా మహిళా కాంగ్రెస్ లో మహిళలకు సముచిత స్థానం దక్కేలా ప్రయత్నిస్తానన్నారు.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గాజుల సుకన్య, వంగల కళ్యాణి రెడ్డి, నగర అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ కవ్వ పద్మ, కరీంనగర్ నియోజకవర్గ మహిళ కాంగ్రెస్ ఇంచార్జ్ హసీనా, కరీంనగర్ జిల్లా మహిళా బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు,
కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**- జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో సోమవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు.ముఖ్యంగా ఏటిఎంలలో జరుగుతున్న చోరీలు బ్యాంకులలో జరుగుతున్న దొంగతనాలను ఉద్దేశించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ_మెరాలను ఏర్పాటు చేసుకుని,నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలని సూచించారు.బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని,అక్కడ సీసీ_మెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. ఎటిఎం ల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవడం ఉత్తమమని తెలిపారు.సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# మాలలు రాజకీయాల్లోకి రావాలి

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**చర్చ, పాల్వంచ:** మాలలు రాజకీయాల్లోకి వచ్చి,రాజకీయాల్లో రాణించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.సోమవారం పట్టణంలోని కొమరం భీం భవన్ లో మాలల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని, బీజేపీ ప్రభుత్వం త్వరలోనే ప్రజాస్వామ్యం స్థానంలో మనువాదాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తోందని, అదే జరిగితే 93 శాతం ఉన్న ప్రజలు గతంలో మాదిరిగా మళ్లీ బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మతోన్మాద విధానాలను అమలు చేయడానికి ఇచ్చే ప్రాధాన్యత ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇవ్వడం లేదని, దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు.ప్రతీ ఇంట్లో రాజ్యాంగం ఉండాలని, ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, రాజ్యాంగ రక్షణ కోసం గ్రామ స్థాయి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈదేశంలో మనల్ని కాపాడుకున్నది భారత రాజ్యాంగమేనని కానీ రాజ్యాంగం పైన అవగాహన లేక రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను తెలుసుకోలేక పోవడంవల్లనే మనువాదులు రాజ్యమేలుతున్నారని అణగారిన వర్గాల ప్రజలు ఏరోజైతే భారత రాజ్యాంగ విలువను, ఓటు విలువను గుర్తిస్తారో ఆరోజు ఖచ్చితంగా రాజ్యాధికారాన్ని సాధిస్తారని, మనువాదుల ఉచ్చులో పడకుండా ఈదేశానికి పాలకులవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాలల ఐక్య వేదిక కన్వీనర్ రిటైర్డ్ ఇంజనీర్ బరగడి దేవదానం, కో-కన్వీనర్ సింగరేణి రిటైర్డ్ జీ.ఎం.శనగ వెంకటేశ్వర్లు, అడ్వకేట్ డి.శోభారాణి, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, రమణమూర్తి, ఇన్నయ్య,రిటైర్డ్ మండల విద్యాశాఖధికారి ఫ్రాన్సిస్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుర్రం లక్ష్మయ్య, వి.శ్రీనివాస్ రావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ బలరాం, ప్రిన్సిపాల్ దాసరి రమేష్, జూనియర్ లెక్చరర్ వరద ప్రభాకర్, రిటైర్డ్ ఉద్యోగులు శనగ స్వామి, గడ్డం రాఘనబాబు,వ్యాపారవేత్తలు ఇస్సాక్, ఉండేటి శాంతివర్ధన్, ప్రైవేట్ ఉద్యోగస్థులు ఎం.వి.రమణ, పంతగాని రాజశేఖర్, పోతురాజు బాబు, ఎస్.కమలాకర్, నామ ప్రసాద్, దుమల మధు తదితరులు పాల్గొన్నారు.

# పొట్లపల్లి దేవస్థానం అభివృద్ధికై హిందూ సంఘాల నిరసన



**చర్చ:- హుస్నాబాద్:** పోట్లపల్లి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలి హిందూ సంఘాల డిమాండ్ ఆలయం ముందు హిందూవాహిని, హిందూ సంఘాల నిరసన సోమవారం రోజు హుస్నాబాద్ మండలంలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ హిందూవాహిని, హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందిఈ సందర్భంగా హిందూ సంఘా నాయకులు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వేములవాడ పుణ్యక్షేత్రం తరువాత పోట్లపల్లి దేవా స్థానాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి చేస్తానని, మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో బాండ్ పేపర్ రాసి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా గుడి అభివృద్ధి చెందలేదని మంత్రి అభివృద్ధి చేస్తారని భక్తులు, ప్రజలు ఆశించిన ఫలితం లేదని, మంత్రి మాటలకు పరిమితమైరని విమర్శించారు. మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు ఇప్పటికైనా మంత్రి ఆలయంలో టాయాలెంట్స్, మంచినీటి సౌకర్యం, విశ్రాంతి భవనాలు, షేడ్స్, ఆలయ ముఖద్వార నిర్మాణం పూర్తి చేసి, మహాశివరాత్రి వరకు భక్తులకు సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు
హిందూ సంఘాల నాయకులు కవ్వ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హిందువుల పట్ల మంత్రి నిర్లక్ష్యం వహిస్తున్నారనా, క్రిస్మస్, రంజాన్ పండుగలకు ప్రత్యేక నిధులు కేటాయించి, వారి పండుగలు ప్రభుత్వం నిర్వహించి, సంబురాల్లో పాల్గొంటు తోందని, హిందువులపై ఎందుకు ఇంత నిర్లక్ష్యమని ప్రశ్నించారు వెంటనే ఆలయ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి, మహాశివరాత్రి పర్వదినాన భక్తులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారుహిందూ వాహిని జిల్లా సహ సంయోజక్ పూదరి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో అభివృద్ధి నోచుకోలేదని, ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ గుడి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పెందోట అనిల్, గోల్లపెల్లి వీరాచారి, గాదాసు రాంప్రసాద్, వరియోగుల అనంతస్వామి, పోలోజు రాజేందర్ చారీ, వడ్డెపల్లి లక్ష్మయ్య, అశాడపు శ్రీనివాస్, బొప్పిశెట్టి సాయిరామ్, అబ్బిడి లింగారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# వేములవాడను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

● అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని కేంద్రంగా చేసుకొని పర్యాటక రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శాసనసభలో టూరిజం శాఖపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, వేములవాడలో పర్యాటకాభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్ల నిధులు వెచ్చిస్తూ విస్తరణ పనులు ఊపందుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ దేవదాయ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రులు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి శుక్ర, శని, ఆదివారాలతో పాటు సోమవారం రోజున కూడా వేములవాడకు 50 వేల నుంచి లక్ష వరకు భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తే భక్తులకు మరింత ఆకర్షణగా ఉంటుందన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సమీపంలోని నాంపల్లి గుట్టకు రోప్‌వే ఏర్పాటు చేస్తే పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందన్నారు. ఆ



ప్రాంతం ఎత్తైన ప్రదేశం కావడంతో అక్కడ ఒక ఎయిర్‌క్రాఫ్ట్ మోడల్ ఆకర్షణ కూడా ఏర్పాటు చేయవచ్చని సూచించారు. మిడ్ మానేరు డ్యామ్‌లో కూడా బోటింగ్‌కు విశేష అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం సిరిసిల్ల వద్ద నిరుపయోగంగా ఉన్న బోటును అక్కడికి తరలించి, అదనపు బోట్లు ఏర్పాటు చేస్తే వేములవాడకు వచ్చే భక్తులకు మరింత పర్యాటక అనుభవం లభిస్తుందన్నారు.వేములవాడలో నిర్మించిన హరిత హోటల్ సరైన ప్రమాణాలతో లేకపోవడంతో భక్తులు ఆశించిన స్థాయిలో వినియోగించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నూతన ప్రమాణాలతో పునర్నిర్మాణం చేసి అదనపు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 90 శాతం పూర్తయిన హరిత హోటల్ మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. వేములవాడను కేంద్రంగా చేసుకొని పరిసర ప్రాంతాల్లోని నాగారం, మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాలు, సనుగులలో శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయం, పోతారంలో లంక రామన్న ఆలయం, రుద్రంగి లో శ్రీ లక్ష్మ నరసింహా స్వామి ఆలయం వంటి పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను ఒకే హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. అలా చేస్తే వేములవాడకు వచ్చిన భక్తుడు కనీసం ఒక రోజు పూర్తి స్థాయిలో ఉండే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. భక్తుల సంఖ్య నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో, ఆలయాభివృద్ధితో పాటు పర్యాటక సౌకర్యాల కల్పన కూడా అత్యవసరమని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్, టూరిజం శాఖ వెంటనే నివేదికలు తెప్పించి నిధులు మంజూరు చేయాలని సభ ద్వారా కోరారు. సంబంధిత విషయాలపై మంత్రి జూపల్లి కృష్ణరావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఆది శ్రీనివాస్ అడిగిన విషయాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.


# రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్యకు ఆర్థిక సహకారం



చర్చ:- హుస్నాబాద్ : ఆర్థికంగా వెనుకబడిన వారికి విదేశీ విద్యకు విద్యార్థుల సంఖ్యను పెంచుతూ ఆర్థిక సహకారం అందించుటకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి బలహీన వర్గాల పక్షన కృతజ్ఞతలుమార్క అనిల్ కుమార్
తెలంగాణ బీసీ ఐక్య వేదిక కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు
విదేశాల్లో చదువుకోవాలని ఆసక్తి ఉండి ఆర్థికంగా వెనుకబడిన వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా ఆర్థిక సహకారం అందిస్తుంది. గతంలో విదేశీ విద్యకు 300 మంది విద్యార్థులను ఎంపిక చేస్తే ఈ సంవత్సరం నుండి ఆ సంఖ్యను 700 మందికి పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి,బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల పక్షన తెలంగాణ బీసీ ఐక్యవేదిక కన్వీనర్ మార్క అనిల్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణలో వెనుకబడిన వర్గాల పేద విద్యార్థులకు విదేశాల్లో చదివే అవకాశం వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితులు అడ్డం రాకూడదని ఓవర్సీస్ స్కాలర్షిప్ ద్వారా ప్రయోజనం చేకూరేలా గతంలో 300 మంది విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్షిప్ ను 700 మంది విద్యార్థులకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో చాలామంది పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి అవకాశం దక్కుతుందని అన్నారు. విదేశాలకు వెళ్లి చదవాలని ఆలోచన ఉన్న ప్రతి పేద విద్యార్థి కష్టపడి చదివిద
మెరిట్ సాధించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్ కు ఎంపికై అనుకున్న లక్ష్యన్ని చేరుకొని
తల్లిదండ్రుల కష్టానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# సీఎం కప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై క్లస్టర్ ఇన్చార్జిలు , ఎంఈఓ లు , డీఈవో , డిపిఓ సంబంధిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందించడమే సీఎం కప్ క్రీడా పోటీల ప్రధాన లక్ష్యమని తెలిపారు. సీఎం కప్ క్రీడా పోటీలు ఐదు దశలుగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.గ్రామ పంచాయతీ స్థాయి పోటీలు ఈ నెల 17 నుండి 22 వరకు, మండల స్థాయి పోటీలు ఈ నెల 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుండి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నాలుగు దశల పోటీల్లో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత పొందుతారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు వివరించారు.గ్రామస్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీల



నిర్వహణ కోసం జిల్లాను 77 క్లస్టర్లుగా విభజించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పోటీలు సక్రమంగా నిర్వహించేందుకు ఎంఈఓలు, సీఆర్పీలు, పంచాయతీ సెక్రటరీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు.నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలతో పాటు ఫుట్‌బాల్ పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో వివిధ రకాలైన మొత్తం 21 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో సీఎం కప్ క్రీడా పోటీలపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని, క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేలా అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ లేదా 'జవీ జబజూ' మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ప్రభుత్వం సర్టిఫికేట్లు అందజేస్తుందని అన్నారు.పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని, ప్రతి గ్రామంలో కనీసం రెండు మైదానాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక మైదానాన్ని బాలుర పోటీలకు, మరో మైదానాన్ని బాలికల పోటీలకు వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు మండల స్థాయికి, మండల స్థాయి నుంచి గెలుపొందిన వారు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి, అనంతరం రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువకులతో పాటు అన్ని వయసుల క్రీడాకారులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని క్రీడాప్రియులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.

# ఖమ్మం నగరంలో ఐదులక్షల గొంతుకలు రణన్నినాదం

- 18న ఖమ్మంలో చారిత్రాత్మక సభ
- కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం వందేళ్ల ముగింపు ఉత్సావాలు
- పోరాటాలు, త్యాగాలతో నిండిన సిపిఐ వందేళ్ల చరిత్ర
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా
- మూడోరోజు లక్ష్మదేవిపల్లి మండలంలో ఉత్సాహంగా ప్రచారజాతా






చర్చ, లక్ష్మదేవిపల్లి:జనవరి 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంతాల ముగింపుసభ ఐదు లక్షల గొంతుకలు రణన్నినాదమని, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు ఖమ్మం సభ ప్రేరణగా నిలవబోతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ఖమ్మం వహిరంగ సభ విజయంతంకోసం సిపిఐ జిల్లా సమితి చేపట్టిన ప్రచారజా జాతా మూడోరోజైన సోమవారం లక్ష్మదేవిపల్లి మండలంలో జరిగింది. మండలంలోని అనిశెట్టిపల్లి, సీతారాంపురం గ్రామ సెంటర్లలో జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడారు. వందేళ్ల కమ్యూనిస్టు చరిత్రను కేవలం జ్ఞాపకంగా కాకుండా భవిష్యత్ పోరాటాలకు పునాది చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ శతాబ్ద కాల చరిత్ర ప్రజల కోసం చేసిన త్యాగాలు, పోరాటాలతో నిండి ఉందని ఆయన అన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న అసమానతలు, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు అవసరమని పిలుపునిచ్చారు. జనవరి 18న జరిగే బహిరంగ సభకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రజలు దండుగా కదలిరావాలని ఆయన కోరారు. ఈ సభ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక సభగా నిలవబోతోందని అన్నారు. ప్రచారజాతలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, ఫహీయం, దీటి లక్ష్మపతి, అజిత్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బిబి, సపావట్ రవి, జలీల్ పాషా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

● మాజీ ఎమ్మెల్యే సండ్ర



చర్చ, సత్తుపల్లి:జనవరి 07 బుధవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో పర్యటించనున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచుల సన్మాన కార్యక్రమం 07/01/2025 బుధవారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మం తెలంగాణ భవన్‌లో నిర్వహిం చబడ నుంది.ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు.

# కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సత్తుపల్లి విద్యార్థులు




చర్చ, సత్తుపల్లి:ఇటీవల ఖమ్మం లోని న్యూ విజన్ హై స్కూల్ లో జరిగిన కరాటే పోటీలలో సత్తుపల్లి విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు కట్టా ఈవెంట్లో సిహెచ్.రేవంత్ కుమార్, ఎం.యోగిత బ్రాంజి మెడల్ సాధించగా టి. తరుణ్ వర్ధన్ ఎస్కే.ఖాజా అఫ్రీన్ సిల్వర్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించిన వారిలో జి.నిత్య ,ఎన్. దీక్ష, టి.ఉమాశ్రీ, ఎన్ .శైలజ, ఎం ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు. ఈ విద్యార్థులు సత్తుపల్లి పట్టణంలోని కరాటే మాస్టర్ వి.పిచ్చయ్య వద్ద శిక్షణ పొందుతున్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్తుపల్లి పట్టణ ప్రముఖులు, అధికారులు మరియు కరాటే రిఫరీ వి. పిచ్చయ్య అభినందనలు తెలిపారు.

# గ్రామాల్లో యూరియా పంపిణీ





చర్చ:వైరా :లింగనపాలెం, విప్పలమడక, గన్నవరం, గోవిందపురం గ్రామాల్లో యూరియా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వైరా మండల తహసీల్దార్ ఎష్ట్ర సురేష్ , ఎంపీడీఓ బి సక్రియ మరియు వైరా సబ్ ఇన్స్పెక్టర్స్ పుప్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షంచారు.ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1400 యూరియా బాగ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ తెలియజేసారు.. సరిపడనంత ఉన్నదని రైతులు కృత్రిమ కొరతను దయచేసి సృష్టించవద్దని మండల వ్యవసాయ అధికారి కోరడం జరిగింది అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచులు మేడా హేమి మా చక్రపాణిగ ,రంగిశెట్టి కళావతి చంగళ పరశురాములు, కారుమంచి యేసు వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు వాసంతి,కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి పువ్వాడ ను కలిసిన వైరా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..



చర్చ:వైరా :మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను ఖమ్మంలోని ఆయన స్వగృహంలో వైరా బీఆర్ఎస్ పార్టీ వైరా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా సోమవారం కలిసారు.. జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు,వర్తక సంఘం నాయకులు వనమా విశ్వేశ్వరరావు, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు పట్టణ అధ్యక్షులు మద్దెల రవి నూకల వాసు, ఏదునూరి శ్రీను, వేముల శివకృష్ణ, గాలం ఉపేందర్ లు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు వైరా మండలంలో రాజకీయ పరిస్థితులను గూర్చి కొంతసేపు చర్చించారు.. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అత్యధిక వార్డుల్లో బిఆర్ఎస్ ను గెలిపించేందుకు శక్తి వచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.. ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## ఏఐసిసి మండల నూతన కమిటీ ఎన్నిక



**చర్చ, సత్తుపల్లి:** అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాస్టర్ పెరుమాళ్ళ దయాకర్ మండల అధ్యక్షులు గా రెవ తేళ్ళ ఎబినేజర్, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యం జాన్ పరం జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ యన్ సుందర్ రాజు, జనరల్ సెక్రటరీ పాస్టర్ రాయల తిమోతి, జాయింట్ సెక్రటరీ పాస్టర్ గద్వాల విజయ షాలేము దాసన్న,ట్రెజరర్ పాస్టర్ గౌడిపేరు జీవన్ కుమారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాస్టర్ ఆదూరి రాజశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ పాస్టర్ రాయల థమస్, ప్రేయర్ సెల్ కన్వీనర్ పాస్టర్ డి సమర్పణ పాల్, గౌరవ సలహాదారులు బ్రదర్ తేళ్ళూరి సంజీవ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పాస్టర్ కట్టా మహేష్, బ్రదర్ వేము ప్రభాకర్, పాస్టర్ బాల సుందరం, పాస్టర్ యెహోషువ లను ఎన్నుకున్నారు. వీరితోపాటుఏఐసిసి సత్తుపల్లి నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేయగా నియోజకవర్గ అధ్యక్షులుగా రెవ పిడి దాసు, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ డి నతనియేలు, కన్వీనర్ గా రెవయం నడి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా హజ్రత్ అలీ జన్మదిన వేడుకలు






**చర్చ, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం మండలం, గజలరాజం కాలనీలోని హజ్రత్ షేర్ అలీ దర్గాలో. గత ఐదేళ్లుగా హజ్రత్ అలీ జన్మదినం సందర్భంగా హజ్రత్ అలీ దర్గాలో ఉర్స్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం, ఆరవ సంవత్సరంలో, హజ్రత్ షేర్ అలీ దర్గాలో ఉర్స్ కార్యక్రమాలను అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ ఉర్స్ ఉత్సవాలు మొదటి రోజు లంగర్ కార్యక్రమంతో, రెండవ రోజు సందల్ కార్యక్రమంతో, మూడవ రోజు చిరాగ్ కార్యక్రమంతో ముగిశాయి. ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని దైవాశీస్సులు, అనుగ్రహం పొందారు. అదేవిధంగా, హజ్రత్ షేర్ అలీ దర్బార్‌లో నిర్వహించే ఈ మొత్తం ఉర్స్ వేడుక హజ్రత్ షేర్ అలీ దర్బార్ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో జరుగుతుంది. గత సంవత్సరాలన్నింటిలోనూ ఈ కమిటీ మార్గదర్శకత్వంలో ఉర్స్ వేడుక చాలా ప్రశాంతంగా, సామరస్యంగా నిర్వహించబడింది. ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ ఉర్స్ వేడుకను నిర్వహించడానికి హిందువులు, ముస్లింలు అందరూ కలిసి రావడం ద్వారా మత సామరస్యం వెల్లివిరిసింది.

## ప్రైవేట్ పాఠశాల డ్రైవర్లకు అవగాహన సదస్సు




**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలో సోమవారం రోజున జాతీయ భద్రత మహోత్సవాలు నిర్వహించారుమద్యం సేవించి వాహనం నడపరాదుసురక్షతంగా పిల్లలను గమ్య స్థానానికి చేర్చాలిమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్ జాదవ్ప్రైవేటు పాఠశాల డ్రైవర్లకు అవగాహన సదస్సువాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ సింగ్ జాదవ్ అన్నారుసోమవారం పట్టణంలోని సెయింట్ జోసఫ్ స్కూల్లో ప్రైవేట్ పాఠశాలల బస్సు వాహన డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నెల రోజులపాటు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని, చిన్న పిల్లలు ఉంటారనే విషయం గుర్తుంచుకోవాలని పిల్లల క్షమమే మన క్షమమే అని భావించి వాహనాలు నడిపితే సమాజంలో ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారుఅనంతరం డ్రైవర్లచే భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల కరస్పాండెంట్ లు, రవాణా శాఖ సిబ్బంది, పాఠశాలల బస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## జనవరి 12న గిరిజన లంబాడి సర్పంచ్, ఉప సర్పంచ్ ల సన్మానసభ

- గిరిజన లంబాడి సర్పంచ్ ఉప సర్పంచ్ ల సన్మాన సభకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు ఆహ్వానం
- సన్మాన సభను విజయవంతం చేయండి
- జిఎల్ఎస్ -జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు జనవరి 12 న గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జిఎల్ఎస్ - జేఏసీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్( ఎస్పీ) బి.రోహిత్ రాజ్ ని కలిసి ఆహ్వానించిన జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, మరియు బృందం. ఈ సందర్భంగా శాలువా, బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ ని కలిసి వారిలో జిఎల్ఎస్ జేఏసీ అధికార ప్రతినిధి భట్టు జుంకిలాల్, జనరల్ సెక్రటరీ బర్మావత్ హరి నాయక్, నునావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**చర్చ:- హుస్నాబాద్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులను విద్యుత్ ఉత్పత్తి ప్రసారంలను , పంపిణీలను ప్రత్యక్షంగా అవగాహన చేయించడానికి ,పట్టణంలోని 132/33 ఖుషూా సబ్స్టేషన్‌టౌన్ సెక్షన్, ను సందర్శించడం జరిగినది. సబ్ స్టేషన్ అనునది విద్యుత్ కేంద్రాల నుండి వచ్చే అధిక అధిక విద్యుత్ ను స్వీకరించి అవసరమైన స్థాయికి తగ్గించి వినియోగదారులకు పంపే ముఖ్యమైన కేంద్రము, ఈ సందర్భంగా ఇంజనీర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లు సర్క్యూట్ బ్రేకర్లు, ఐసోలేటర్లు ఐసో బార్లు, బస్ బార్లు,లో బ్రేకర్లు పని చేసే విధానం వివరించారు.ఆపరేటర్ రాజు, రవీందర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఎలా జరుగుతుంది అని , విద్యుత్ భద్రత చర్యలు, సబ్ స్టేషన్ లో పాటించాల్సిన నియమాలు, ప్రమాదాల నివారణ పద్ధతులను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ పర్యటనకు సమన్వయకర్తగా శ్రీమతి. కే.రాజ్యలక్ష్మి, భౌతిక శాస్త్ర అధ్యాపకులు వ్యవహరించారు ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులు విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరియు పట్టణంలోని వివిధ ప్రాంతాలకు విద్యుత్ ప్రసారం నిరాటంకంగా ఎలా కొనసాగుతుందో తెలుసుకున్నారు విద్యుత్ వినియోగం పొదుపు గురించి ఇంజనీర్లు విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ, క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా విద్యుత్ పంపిణీ మరియు ప్రసార వ్యవస్థ గురించి తెలుసు కోవడం చాలా మంచి విషయమని తెలుపుతూ భౌతిక శాస్త్ర విభాగ అధిపతి శ్రీమతి. రాజ్యలక్ష్మి విద్యార్థులను అభినందించారు.

## గోనె సాల్మన్ రాజుకు ఎమ్మెల్సీ గాని కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి...

- ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్...





**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి క్రైస్తవ నాయకులు గోనె సోలమన్ రాజ్ కు ప్రభుత్వం నామినేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి గాని ఎమ్మెల్సీ ఇవ్వాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్ కుమార్ అన్నారు. ఖమ్మం జిల్లా కల్లూరు మున్సిపాలిటీలో టీజీఎమ్ వర్షిప్ సెంటర్ నందు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పి ఎనోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోనె సాల్మన్ రాజు 1983 నుండి ఎన్ఎస్యుఐ నగర ప్రధాన కార్యదర్శిగా ప్రారంభమై కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించి పార్టీకి పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ సంఘ క్షమం కోసం పనిచేస్తున్న వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తించి నామినేట్ పదవి ఇవ్వాలని కోరారు. క్రైస్తవ సమాజాన్ని ప్రేమించి ప్రభుత్వం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పాస్టర్స్ కు ప్రేమ విందు ఏర్పాటు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మందిర అలంకరణ కొరకు ప్రభుత్వం 30 వేల రూపాయలు ఇవ్వడంపై క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు, ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు తో నియోజకవర్గ కమిటీని,15 మందితో కూడిన మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,జిల్లా నాయకులు కొత్తపల్లి మేశక్, మేకల ప్రసాద్,ఐదు మండలాల అధ్యక్షులు కార్యదర్శులు, వైరా మ ధిర నియోజకవర్గం నుండి పలువురు దైవజనులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్న ఐఎన్టీయూసీ నాయకులు

- వన దేవతలకు మొక్కులు సమర్పించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దంపతులు....
- పాల్గొన్న సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు తీగల...





**చర్చ, సత్తుపల్లి:** ములుగు జిల్లా , తాడ్వాయి మండలం మేడారంలో తెలంగాణ వన జాతర , తెలంగాణ రాష్ట్రంలో కుంభమేళాగా పిలుచుకునే జాతర వన దేవతలు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు మొక్కులు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మరియు కేంద్ర కమిటీ , సింగరేణి అన్ని ఏరియాల నాయకులు.సత్తుపల్లి తీగల క్రాంతికుమార్ ఐఎన్టియుసి నాయకుల తో కలిసి సోమవారం అమ్మవార్లను దర్శించుకున్నారు.కార్మికులు , కుటుంబ సభ్యులు , బంధు మిత్రులు , శ్రేయోభిలాషులపై సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దీవెనలు ఉండాలని కోరుకున్నామని తెలియజేసిన తీగల క్రాంతికుమార్.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లు త్యాగరాజన్ , నరసింహారెడ్డి , ధర్మపురి , కంపేల్లి సమ్మయ్య , జెట్టి శంకర్రావు , సత్తుపల్లి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీలు బాలాజీ , పోగుల నాగేశ్వరరావు , నాయకులు ప్రసన్న , సురేష్ , శ్రీధర్ , రషీద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రెండు స్కూల్ బస్సులు సీజ్ స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న వరప్రసాద్

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు..
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్




**చర్చ: వైరా :** విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5 రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు.భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీస్తుళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు స్కూలు బస్సులను సీజ్ చేశారు.

ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫిట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్



సర్టిఫిట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ వైరా రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపక శక్తిని ఎవరికి వారే పెంచుకోవాలి

ఈ వ్యాసాన్ని ఇటీవలి ఒక అనుభవంతో జతచేస్తూ రాస్తున్నాను. ఒక కుర్రోడు వచ్చి, సార్, నాకు చదివింది జ్ఞాపకం ఉండడం లేదు. చదువులో వెనుకబడిపోవడంతో తల్లిదండ్రులు చాలా బాధపడుతున్నారు. నా జ్ఞాపక శక్తి పెరగాలంటే ఎలాగా? ఏం చేయాలన్నాడు. ఆ సమయంలో నేను టూవీలర్ను తుడుస్తూ.... కాసేపు ప్రశాంతంగా కూర్చోమని చెప్పి, తదనంతరం నేను అడిగే ప్రశ్నలకు నిజాయితీగ, ఖచ్చితంగా జవాబులు ఇవ్వమని కుర్రోడికి చెప్పాను. మొదట అతని పేరు, ఇంటి పేరు, ఇంటి అడ్రస్సు, తండ్రి పేరు, తల్లి పేరు ఇలా ప్రాథమిక సమాచారం గూర్చి అనేక ప్రశ్నలడిగాను. అన్నింటికీ కరెక్టుగా జవాబు ఇచ్చాడు. తర్వాత మీ అభిమాన సినీ హీరో ఎవరన్నాను? ఎక్స్ అని చెప్పాడు. ఆ హీరో సినిమాలో నీకు ఇష్టమైన ఏదైనా ఒక డైలాగు చెప్పమన్నాను. హుషారుగ కరెక్టుగ మొత్తం డైలాగు చెప్పాడు. అతని కిష్టమైన పాట పాడమన్నాను. అట్టి పాటను అసలు మాదిరి ట్యూన్ లోనే పాడాడు. వెరీగుడ్. నీకు జ్ఞాపకశక్తి లేదని ఎవరు చెప్పారు? నీకు జ్ఞాపకశక్తి లేదని నువ్వు ఎందుకు అనుకుంటున్నావు? నీకు జ్ఞాపకశక్తి ఉండబట్టే నేను అడిగిన అన్ని వివరాలు చెప్పావు. డైలాగును బ్రహ్మాండంగా చెప్పావు. చివరకు పాట కూడా చాల చక్కగా అసలు మాదిరిగానే పాడావు. ఇవన్నీ నీకు గుర్తుండబట్టే కదా అన్నాను. మంచి కౌన్సిలింగ్ తీసుకుంటూ, నీవు వాటిపైనే పూర్తి దృష్టి సారించి వాటిపైనే మనసు లగ్నం చేయడం వల్లనే అన్నింటినీ చక్కగా గుర్తుంచుకున్నావు. వాటిని బాగా ఇష్టపడ్డావు కాబట్టి అవి అన్నీ గుర్తుకు ఉంచుకున్నావు. ఇక చదువుపై శ్రద్ధ చూపకుండా, చదువంటే భారంగా శ్రద్ధ లేక అయిష్టంగా ఫీల్ అవుతున్నావు కాబట్టే చదివే విషయాలను జ్ఞాపకం ఉంచుకోలేకపోతున్నావం టూ పూర్తిగ వివరించాను. వాస్తవానికి అతని పేరెంట్స్ బీదవారు, ఇతనిపైనే ఆశలు పెట్టుకుని వారికి భారమైనా చదివిస్తున్నారు. ఈ విషయాన్ని విశ్లేషించి, తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయడం తప్పని, వారి ఆశలను నెరవేర్చుతూ వారిని సంతోష పెట్టాలంటూ, చదువుకు గల శక్తి మరియు ప్రాముఖ్యతలను వివరిం చాను. చదువుపైనే మనసు లగ్నం చేస్తూ, ఇష్టంతో, ఏకాగ్రతతో చదివితే చదివే అన్ని విషయాలు ఖచ్చితంగా ఙ్ఞపకం ఉంటాయని వివరించాను.నేడు దాదాపు ఇదే పరిస్థితి కొందరిలో గమనించవచ్చు. జ్ఞాపకశక్తి అనేది అందరికీ ఖచ్చితంగా ఉంటుంది. దానిని ఉపయోగించుకోవడంలోనే తేడా ఉంటుంది. ఇష్టంతో చదవడం, ఇష్టంతో చేయడం మరియు ఇష్టంతో పాల్గొనడం వల్లనే ఆయా విషయాలు, అంశాలు చాలా కాలం గుర్తుండిపోతాయి.ఇక మేధావులు మాత్రం తాము చదివిన విషయాల్ని మాత్రం తమ జీవితకాలం గుర్తుంచుకుంటారు. నాకు తెలిసిన ఒక ఐఏఎస్ అధికారి పుస్తకం – విషయం, పేజీ నెంబర్ తో సహా చెప్పగలడు. దీంతో, జ్ఞాపకశక్తి అందరికీ ఉంటుంది. దాని వినియోగంలోనే తేడాలుంటాయని వెల్లడవుతోంది. అసలు చదివే విషయాల పట్ల, నేర్చుకునే అంశాలపట్ల ఆసక్తి చూపకుండా వేరే చెడు, అనవసర విషయాల పట్ల మొగ్గు చూపడంతో అసలు చదివే మంచి విషయాల స్థానంలో చెడు విషయాలే జ్ఞాపకంలో ఉండిపోతాయి. కేవలం మంచి విషయాలు మనకు మేలు కలిగించే అంశాల పైనే పూర్తి ఆసక్తి



చూపాలి కాని చెడుకు ఏ రీతుల్లోనూ తావు ఇవ్వద్దు. అందుకే, చెడు వినకు, చెడు చూడకు, చెడు చేయకు అంటూ ఏనాడో హెచ్చరింపబడింది.ఏదైనా సరే మంచికే ప్రాధాన్యత ఇస్తూ క్రమశిక్షణతో పద్ధతి ప్రకారం చదివితే విషయాలు గుర్తుండిపోతాయి. అందుకే చదివే విషయాల పట్ల, చేసే పనుల పట్ల ఇష్టం, ఆసక్తిలను విధిగ కలిగి ఉండాలి. చక్కని జ్ఞాపకశక్తికై, చదివే సమయంలో విషయాన్ని పలు భాగాలుగ విభజిస్తూ చదువుతూ ఒకదానికొకటి వాటి మధ్య లింకులను ఏర్పరచుకోవాలి. ఉదా:– రామాయణంలో, రాముడు – వన వాసం – సీతాపహరణం – వాలి సుగ్రీవులు – లంక పర్యటన – యుద్ధం – రావణ సంహారం ఇలా స్వీక్వెన్స్ లో చదివితే పూర్తి విషయం అంతా అవగతమఅవుతూ అంతా గుర్తుండి పోతుం ది.అలాగే ఆయా విషయాలను, సన్నివేశాలను విశ్లేషించుకుంటూ జతపరుచుకుంటూ చదివితే కలకాలం గుర్తుండిపోతాయి. నేను చదివే రోజుల్లో, ఇప్పటికీ ఆయా అంశాలను జత చేస్తూ (ఫైర్ అసోసియేషన్) పద్ధతిలో చదవడంతో అట్టి విషయాలను సులభంగా చాలాకాలం గుర్తుంచుకుంటున్నాను. ఉదా:– ఆయా జాతీయ పండుగల సమయంలో జాతీయ జెండా ఆవిష్కరణను సాంప్రదాయబద్ధంగా ప్రోటోకాల్ పాటిస్తూ ఖచ్చితంగా నిర్వహించాలి. కాని కొన్నిసార్లు సదురు జెండాను ఉల్టా ఎగరేసినట్లు కొన్ని వార్తలు చూస్తుంటాం. విచారకరం. దీనికి చిన్న ఉదాహరణ. క్రింద ఆకుపచ్చ, మధ్యలో తెలుపు పైన కాషాయం లను గుర్తుంచుకునేలా జి వై ఆర్ కోడ్, (జి) అంటే గ్రీన్(ఆకుపచ్చ) (వై) అంటే వైట్ (తెలుపు) (ఆర్) అంటే రెడ్ (కాషాయం) కోడింగ్ తో సరి. ఈ విధంగా జత సారూప్యం చేసుకోవడం వల్ల మరిచిపోయే ప్రశ్నే లేదు. జ్ఞాపకం ఉంచుకునేందుకు ఇదో లాజిక్ మాత్రమే.

ఇక చదువు విషయంలో... 1) మొదట చదువు యొక్క విశిష్టత, పనితనం గూర్చి తెలుసుకుంటూ, చదివే సమయంలో పూర్తి ఏకాగ్రతను కలిగి ఉంటూ శ్రద్ధాసక్తులతో చదవాలి. ఎలాగంటే కళ్ళు మూసుకున్నా సరే, పేజీ–పుస్తక రూపం కళ్ళల్లో కదలాడాలి. 2) చదివే లైన్ పైన చూపుడు వేలు ఉంచుతూ, ప్రతిదీ అర్థం చేసుకుంటూ, అన్వయించుకుంటూ చదవాలి.

3) చదివే సమయంలో పరిచయమయ్యే నూతన పదాలు మరియు ముఖ్యాంశాలను గుర్తిస్తూ నోట్ చేసుకుంటూ వాటి అర్థాలను వివరాలను తెలుసుకోవాలి. 4) చదివే క్రమంలో బృంద పఠనానికి (గ్రూప్ స్టడీ) సమీక్ష (రివ్యూ) లకు ప్రాధాన్యత ఇవ్వాలి. 5) విషయాన్ని స్వీన్సు లో చదువుతూ, ఆయా విషయాలను దృశ్యాలుగా ఊహించుకుంటూ చదవాలి.

6) చదివింది. చదివేది అర్థం చేసుకుంటూ వివరంగా చదవాలి. లింక్లో చదవాలి. ఏవేని సందేహాలు వస్తే వెంటనే నివృత్తి చేసుకోవాలి. 7) చదివే విషయాలను మర్చిపోకుండా, వాటి విషయాలకు సాధారణ పరిస్థితులకు అన్వయిస్తూ, జతచేస్తూ, సాధ్యమయ్యే రీతుల్లో ఎక్కువసార్లు రివ్యూ చేసుకోవాలి.

ఇలా చదవడం వలన విషయాలు చక్కగా కలకాలం గుర్తుండిపోతాయి. ముఖ్యంగా పరీక్షల సీజన్ సమీపిస్తున్న వేళ పరీక్షలంటే ఆందోళన – టెన్షన్లు లేకుండా దృఢ నిశ్చయంతో చదవాలి. మరిముఖ్యంగా ఏకాగ్రత ముఖ్యం. ఏకాగ్రత ఉంటేనే జ్ఞాపక శక్తి ఉంటుంది. జ్ఞాపకశక్తి మరింత మెరుగ్గా ఉండాలంటే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, ఆ లక్ష్యల సాధనకై సాధించాలనే తపనతో నమ్మకంతో దృఢనిశ్చయంతో పట్టుదలతో చదివితే చదివే అంశాలన్నీ గుర్తుండిపోతాయి. ఆల్ ది బెస్ట్ !



డాక్టర్ ఎం ప్రభుదయాల్ కొత్తగూడెం,
పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, ఐటిడిఏ భద్రాచలం
మాజీ సెనేట్ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ వరంగల్
జీవిత సభ్యుడు – ఐఏటిఈ

## సమ్మక్క సారలమ్మ జాతర నూతన కమిటీ ఎన్నిక



**చర్చ:– అక్కన్నపేట్ :**హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు గ్రామంలోసంజీవిని గుట్టపై వెలిసిన సమ్మక్క సారలమ్మ జాతర చైర్మెన్ గా చిలువూరి శరత్ రెడ్డి వైస్ చైర్మన్ గా జంగాపల్లి రామచంద్రం క్యాషియర్ గా మెడబోయిన కనకయ్య ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యాలు ఏర్పడకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ నెల ఆఖరిలో జరగబోయే సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్టా

- పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు
- ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...




**చర్చ,సుల్తానాబాద్ :**రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఎ.ఎం.వి.ఐ మధు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, పాఠశాల డ్రైవర్లు, ఉపాధ్యాయులకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అయిన అధిక వేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంపై వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగం ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. అలాగే ట్రాఫిక్ సంకేతాలు, జీబ్రా క్రాసింగ్ వినియోగం, పాదచారుల భద్రతపై అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్న వయసు నుంచే రోడ్డు భద్రత నియమాలను అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు సంబంధించిన బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భద్రతా నియమాలపై చైతన్యం తీసుకురావాలని కోరారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై విలువైన సమాచారాన్ని పొందారు. పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం అందరిలోనూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతమైన దృక్పథన్ని పెంపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, సాగునీటి అధికారులతో సమీక్ష

- ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎంసీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు.జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష పార్టీ నాయకులతో మున్సిపల్ అధికారుల సమావేశం






**చర్చ:– హుస్నాబాద్:**హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని అఖిలపక్ష పార్టీ ముఖ్య నేతలతో మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, అధికారులు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులున్నాయని, వార్డులలో ఓటర్ జాబితాను ప్రదర్శించడం జరిగిందని, ఏమైనా తప్పులు దొర్లినట్లయితే ఓటర్లకు మార్పులు ,చేర్పులకు అవకాశం కల్పించామని వీరిని ఓటర్లు సద్వినియోగం చేసుకొని మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ తెలిపారు

అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు మున్సిపల్ పరిధిలో వార్డుల సంఖ్య పెంచితే బాగుంటుందని మున్సిపల్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉండాలని అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారుదీనికి స్పందించిన అధికారులు పై అధికారుల దృష్టికి తీస్తుల్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా మరియు పోలింగ్ బూత్ లు ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యక్తం చేసిన అభ్యంతరాలు సందేహాలను కమిషనర్ నివృత్తి చేశారుఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని కమిషనర్ కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య,మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ అన్వర్ , సిపిఐ పట్టణ అధ్యక్షుడు సుదర్శన చారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు వరియోగుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి,గాదెపాక రవీందర్,వల్లపు రాజు, అఖిలపక్ష పార్టీ నాయకులు వి. వెంకట రమణ, పున్న సది, గుర్రాల లింగారెడ్డి, కోమటి సత్యనారాయణ, గాదాసు రాంప్రసాద్, రాజు, లక్ష్మణ్, వెలుపుల రాజు, నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లోడింగ్ లో నిబంధనలు పాటించాలి..

- తేడాలు వస్తే సహించేది లేదు..
- అక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తాం..
- క్వారీ వద్ద ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం
- టీజీఎండిసి సిబ్బందికి సూచన..
- వీణవంక మండలం చల్లూరు లో ఇసుక క్వారీ తనిఖీ
- పచ్చునూరు మామిడాల పల్లి లో ఇసుక చెక్ పోస్ట్ ల పరిశీలన..







**చర్చ :– బ్యూరో కరీంనగర్ :**టీజీ ఎండిసి సిబ్బంది ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఇసుక రవాణా సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. సోమవారం రాత్రి వీణవంక మండలం చల్లూరు లోని టీజీఎండిసి ఇసుక క్వారీ వేయింగ్ బ్రిడ్జి పనితీరును జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక లారీ లోడింగ్ వేయిట్ ను స్వయంగా పరిశీలించారు. క్వారీ సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వే బిల్లులు డీడీలు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిపి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతి లారీ ఇసుక లోడింగ్ కు వచ్చే సమయంలో లారీలను వేయిట్ చేయాలని లోడింగ్ అయిన తర్వాత మళ్లీ ఒకసారి వేయిట్ చేయాలని సూచించారు. ఇసుక రవాణా చేసే ప్రతి లారీ ఎంట్రీ ఎగ్జిట్ వివరాలను సాండ్ ఆడిట్ యాప్ లో కచ్చితంగా నమోదు చేయాలన్నారు. రికార్డుల్లో ఎలాంటి తేడాలు ఉన్నా ఉపేక్షంచేది లేదన్నారు. ఇసుకను తరలించే సమయంలో లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఇసుకపై టార్పాలిన్ కవర్లు కప్పి తీస్తుళ్లాలని సూచించారు. దీనివల్ల ఇసుక రోడ్డుపై పడకుండా ఉంటుందని వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవన్నారు. కస్టమర్లు డిడి చెల్లించిన ప్రకారం ఇసుక లోడింగ్ చేయాలని ఎక్కడైనా తేడాలు వస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయంలో క్వారీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా ఇసుక లారీల డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు పాటించాలనీ సూచించారు. లోడింగ్ వెయిటింగ్ చేసే సమయంలో సిసి కెమెరాలో రికార్డు అయ్యేలా పర్యవేక్షంచాలని ఆ మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. లోడింగ్. లారీల వివరాల నమోదు చేసే గదిలో సీసీ కెమెరాలు అవసరమైన కంప్యూటర్లు అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిదీ రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. లోడింగ్ విషయంలో ఎక్కడ కూడా నిబంధనలు అతిక్రమించవద్దని కలెక్టర్ సిపి సిబ్బందికి స్పష్టం చేశారు. అంతకుముందు వీణవంక మండలం మామిడాల పల్లి, మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామాల్లో ఇసుక చెక్ పోస్టులను కలెక్టర్ సిపి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి ఇసుక లారీ కి సంబంధించిన వే బిల్లులు డీడీలు జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. తద్వారా అక్రమ రవాణా చేసే వాహనాలను నియంత్రించాలని పేర్కొన్నారు. అక్రమ ఇసుక రవాణా అక్రమ ఇసుక నిల్వలను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఈ మేరకు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ సిపి సూచించారు. ట్రైనీ ఐ పీ ఎస్ సోహం సునీల్, హుజురాబాద్ ఏసిపి మాధవి, వీణవంక మానకొండూరు తహసీల్దార్లు అనుపమ, విజయ్ టీజీఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్ పలువురు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షమానికి కృషి చేస్తాం

- యూఎండబ్ల్యూఎస్ పెద్దపల్లి టౌన్ అధ్యక్ష కార్యదర్శులు
- అస్లాం పర్వేజ్, సైఫుల్లా ఖాన్



**చర్చ: పెద్దపల్లి:** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నా మైనారిటీ ల సంక్షమానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన యూఎండబ్ల్యూఎస్ పెద్దపల్లి పట్టణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ అస్లాం పర్వేజ్, కార్యదర్శి సైఫుల్లా ఖాన్ లు తెలిపారు. ఆదివారం రోజున పెద్దపల్లిలో పట్టణంలోని ఎంబీ గార్డెన్ లో నూతనంగా ఎన్నికైన యునైటెడ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ సభ్యులను పట్టణానికి చెందిన వతన్ డ్రై ఫ్రూట్స్ యజమాని సయ్యద్ జుబేర్ ఖాన్, రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ ఇలియాజ్ అలీ ఆధ్వర్యంలో ఘనంగాష్ట్ర సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష ,కార్యదర్శులు మాట్లాడుతూ పేద మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధి అవకాశాల కోసం మొదటి ప్రాముఖ్యత ఉంటుందని, పేద మైనారిటీ పెళ్లి కానీ యువతుల కోసం ఆర్థిక భరోసా కల్పిస్తామని, పెద్దపల్లి పట్టణంలో మైనారిటీ షాదీ ఖానా ఏర్పాటు కోసం కృషి చేస్తామని, రాఘవపూర్ లో ప్రభుత్వం కేటాయించిన రెండు ఎకరాల కబ్రాస్తాన్ స్థలంలో కాంపౌండ్ వాల్ కోసం కృషి చేస్తామని, నేటి నుండి మైనార్టీలకు ఏ సమస్య వచ్చిన తమను సంప్రదించాలని, పెద్దపల్లి మైనార్టీ సోదరులు తమపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు మౌలానా లాయాఖుల్లా, కోశాధికారి మిస్బా లు మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో తమను పెద్దపల్లి పట్టణం మైనార్టీ సోదరులు గెలిపించడం అదృష్టంగా భావిస్తున్నామని, మాపై విశ్వాసం ఉంచి గెలిపించినందుకు మైనార్టీల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని మస్జీద్ కమిటీల సభ్యులు, మస్జీద్ ఇమామ్ లు, పట్టణ మైనార్టీ నాయకులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ అందజేత

### రూ.2,50,000 విలువైనది అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహకం కోసం ఎస్సీ సంక్షమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షమ శాఖ నుంచి మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్డ్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జక్కుల ప్రియాంకకు అందజేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ.1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశామని, మరో 11 మందికి త్వరలోనే ప్రోత్సాహక ఫిక్స్డ్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషనర్ నుంచి మంజూరు అయిన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కోకో పోటీలకు కరీంనగర్ పోలీస్ కానిస్టేబుల్ ఎం. వెంకటేష్ ఎంపిక

- సీపీ, ఉన్నతాధికారుల అభినందనలు



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు మరో గౌరవం దక్కింది. సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. వెంకటేష్ ప్రతిష్టాత్మకమైన సీనియర్ జాతీయ స్థాయి కోకో పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు వరంగల్ వేదికగా జరగనున్న ఈ పోటీల్లో ఆయన ః ఆల్ ఇండియా పోలీస్ టీమ్ః తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు.?తెలంగాణ రాష్ట్రం నుండి పురుషుల విభాగంలో ఇద్దరు, మహిళల విభాగంలో ఇద్దరు క్రీడాకారులు ఈ పోటీలకు ఎంపికవ్వగా, పురుషుల విభాగం నుండి ఎంపికైన ఆ ఇద్దరిలో ఒకరిగా వెంకటేష్ నిలవడం విశేషం.విధి నిర్వహణలో ఉంటూనే క్రీడల పట్ల మక్కువ చూపి, జాతీయ స్థాయికి ఎంపికైన వెంకటేష్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మరిన్ని విజయాలు సాధించి కమిషనరేట్‌కు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ ఎంపిక పట్ల తోటి పోలీస్ సిబ్బంది మరియు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

## వేములవాడలో విషాదం..భీమయ్య పంతులు కన్నుమూత..



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** దక్షణ కాశీగా వేములవాడ క్షత్రంలో విషాదం నెలకొంది. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన రిటైర్డ్ ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ శివైక్యం చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. స్వామివారి సేవలో నిత్యం నిమగ్నమై, భక్తులలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించిన మహోన్నత వ్యక్తి అప్పాల భీమాశంకర్. వేములవాడ క్షత్ర సంప్రదాయాలను, ఆగమ శాస్త్ర పద్ధతులను కాపాడటంలో ఆయన కృషి మరువలేనిది. ఆయన మరణం వేదమూర్తుల వాడ వేములవాడకు తీరని లోటును మిగిల్చింది. భీమాశంకర్ మృతి పట్ల వేములవాడకు చెందిన ప్రముఖులు, ఆలయ అర్చకులు మరియు భక్తులు తీవ్ర సంతాపం ప్రకటించారు. స్వామివారి సేవకే అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం చెయాలి

- బాల కార్మికుల నిర్మూలనకు
- సమిష్టిగా పరిచేయాలి..
- బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించండి..
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్
- అశ్విని తానాజీ వాకడే..
- సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష..






**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:–** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు తప్పిపోయిన, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను రక్షంచాలని కరీంనగర్ ఆడిషినల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని తెలిపారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో అడిషనల్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జనవరి 1 నుండి జనవరి 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో పక్కగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమలు, హొటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుకబట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు లేదా సహాయం అవసరమైన పిల్లలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠినంగా వ్యవహరించాలని, బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని పనిలో పెట్టుకుంటే యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబాలకు దూరంగా ఉంటున్న వారిని గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చాలన్నారు. జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన ప్రత్యేకంగా కృషి చేసి బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ జిల్లాను తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఇంచార్జి జిల్లా సంక్షమ అధికారి సుగుణ, టాస్క్ ఫోర్స్ ఏసీపీ సతీష్, డీసీపీవో పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, లేబర్ కమిషనర్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, క్వాలిటీ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సీడీపీవోలు, పోలీస్, లేబర్, బాలల రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పార్టీకి సుప్రీం కార్యకర్త ..

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**చర్చ,కమాన్ పూర్:** ఎప్పటికైనా కార్యకర్తనే పార్టీకి సుప్రీం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కార్యకర్తలంటే నాయకులు భయపడేవారని, కానీ ఈనాడు కార్యకర్తలే భయపడే స్థాయికి వచ్చిందని, గెలిచే వరకు మాత్రమే ఆదరించి ఆ తర్వాత మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వంద మందిలో పదిమంది తప్పు చేసే వారు ఉంటారని, అలాంటి వారిని మిగిలిన తొంబై మంది కంట్రోల్ చేయాలే కానీ అలా జరుగడం లేదన్నారు. కానీ నిక్కాస్పైన కార్యకర్త మాత్రం మా నాయకుడు నిలబడాలే మా పార్టీ నిలబడాలని ప్రశ్నిస్తాడని ఆయన అన్నారు. అయితే మంథని నియోజకవర్గంలోమాత్రం ఏండ్ల తరబడి జెండా మోస్తూ పార్టీ కోసం పని చేస్తూ వెంట తిరిగే నాయకులకు పదవులు రావాలని దుద్దిళ్ల శ్రీధర్ కోరుకోడని అన్నారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయిన తర్వాత మొదటి సారి మంథనిలో జరిగిన ర్యాలీలో మాట్లాడిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. ఈసారి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక్కరే పోటీలో ఉండాలని, ప్రతి ఊరిలో తాము చెప్పిన వారినే గెలిపించుకోవాలని అన్నాడని, గతంలో గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ పడితే బీఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్‌లుగా గెలిచారని, ఈసారి అలా జరుగకూడదంటూ చెప్పితే అందరూ సంతోషపడుతూ చప్పట్లు కొట్టారన్నారు. కానీ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఏ గ్రామాల్లోనైనా ఒక్కరినే నిలబెట్టారా అని ఆయన ప్రశ్నించారు. అంటే తమ వెంట తిరిగే నాయకులకు పదవి రావడం ఇష్టం లేదనేది తేటతెల్లమైందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మంథని ఎమ్మెల్యే శ్రీధర్ తన సొంత ఊరిలో ఏకగ్రీవం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు పోటీ పడి లక్షల్లో ఖర్చు చేసి ఓడిపోయారని ఆయన వాపోయారు. అయితే ప్రతీ సారి పైసలు పెడితేనే గెలుస్తారని అనుకోవడం అవివేకమని, అలా అయితే ఇక మనలాంటోళ్లు పోటీ చేయడం ఎందుకని ప్రశ్నించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు వేయి ఇచ్చి పది నుంచి యాభై లక్షలు ఇచ్చి లీడర్లు కొన్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు ఐదు వేలు కూడా ఇచ్చే అవకాశం ఉందన్నారు. అధికారంలో లేనప్పుడే వంద కోట్లు పెట్టిన మంథని ఎమ్మెల్యే ఇప్పుడు హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టిదోపిడి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పైసలు గెలుస్తామని అనుకుంటే ఎమ్మెల్యేగా పోటీ చేయడం దేనికన్నారు. కమాన్‌పూర్ మండలం ఒకప్పుడు బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేదని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితులు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రెండేళ్ల కాలంలో మండలానికి ఏం అభివృద్ధి చేశారని ఆలోచన చేయాలన్నారు. 2009 నుంచి 2014 వరకు మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉండి మండల అభివృద్ధికి తట్టెడు మట్టి పోయలేదన్నారు. కానీ తాను పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో అనేక అభివృద్ధి పనులు చేశామని, ఆదివరహస్వామి దేవాలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చడం మొదలు చుట్టూ రహదారి నిర్మాణం చేశామని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇక్కడి నాయకత్వం మరింత పటిష్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో సమన్వయంతో కలిసి కట్టుగా మండల పార్టీ అధ్యక్షుడిగా పని చేసిన తాటికొండ శంకర్‌నే మళ్లీ మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో పైసలే పని చేస్తాయనే ఆలోచన చేయకుండా ప్రజల వెంట ఉండాలని, వారిలో మార్పు తీసుకురావాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చర్చ,పెద్దపల్లి:** ఏ.టి.సి నైపుణ్య శిక్షణ కోర్సుల ద్వారా యువతకు తప్పనిసరిగా ఉపాధి లభిస్తుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏ.టి.సి సెంటర్ ను పరిశీలించారు.

ఐటిఐ లోని అడ్వాన్స్ ట్రేనింగ్ సెంటర్ ద్వారా అందిస్తున్న కోర్సుల వివరాలు, కోర్సు పూర్తి చేసిన తర్వాత ఎంత మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయి, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ప్రారంభించిన ఏ.టి.సి సెంటర్ లో శిక్షణ పూర్తి చేసుకున్న దాదాపు 70 మంది ఉద్యోగులకు ఉపాధి లభించడం జరిగిందని అన్నారు.టాటా సంస్థ సౌజన్యంతో షార్ట్ టర్మ్ కోర్సుల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని ,ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఀ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్డ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైం (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిన్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్డ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరాలు మాత్రమేనని అన్నారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, ట్రైనింగ్ అధికారులు శ్రీనివాసు, మల్లికార్జున్, సూపరింటెండెంట్ కృష్ణ వేణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోర్సులపై అవగాహన సదస్సు

**చర్చ: పెద్దపల్లి :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వందశాతం జాబ్ గ్యారెంటీతో అందించే వివిధ ఉపాధి కోర్సుల గురించి ఈనెల 7 న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా నైపుణ్య శిక్షణతో పాటు వందశాతం జాబ్ గ్యారంటీ తో ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం, ఎల్.ఎస్.సి , రెడింగటన్ ఆధ్వర్యంలో స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ తో ఉపాధి కోర్సులు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

10వ తరగతి, ఇంటర్ పాసైన అభ్యర్థులకు రియల్ టైం ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ అనే 38 రోజుల వ్యవధి గల కోర్సు, ఇంటర్ ఉత్తీర్ణత తో ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న అభ్యర్థులకు 53



రోజుల విభక్తి గల సప్లై అసోసియేట్ కోర్సు ఉచితంగా అందించడం జరుగుతుందని, కోర్స్ తో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం, పరిశ్రమల పరిశీలన, స్కిల్ ఇండియా సర్టిఫిట్ వంద శాతం జాబ్ గ్యారెంటీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 19 నుంచి 28 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వార్షిక ఆదాయం
మూడు లక్షల లోపు ఉన్న వారందరూ ఉచిత శిక్షణ కోర్సు కు హాజరు కావచ్చని, ఈ కోర్సుల పట్ల అవగాహన కార్యక్రమం జనవరి 7న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నిరుద్యోగ యువతీ
యువకులు ఈ అవకాశాన్ని
సద్వినియోగం చేసుకోవాలని
కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పవన్ కళ్యాణ్ ఫోన్

- కొండగట్టు గిరి ప్రదక్షణ నివేదిక పంపాలని కోరిన పవన్ కళ్యాణ్
- హుటాహుటిన జగిత్యాల జిల్లా కలెక్టర్ ను ఫీల్డ్ సర్వేకు వెళ్లాలని కోరిన మేడిపల్లి సత్యం
- రెవెన్యూ, ఫారెస్ట్,ఎండోమెంట్ అధికారులతో గిరిప్రదక్షణ ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్
- రెండు రోజుల్లోనే కొండగట్టు గిరిప్రదక్షణ హామీపై దృష్టి పెట్టిన పవన్ కళ్యాణ్





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు. ఇటీవల కొండగట్టులో పర్యటించిన అమరావతి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. టీటీడీ నిధులతో హనుమాన్ మాలవిరమణ మండపం, వాయుపుత్ర సదన్ వసతి గృహాలకు ఆయన భూమి పూజ చేశారు. కొండగట్టు పర్యటనలో పవన్ కళ్యాణ్ దృష్టికి కొండగట్టు గిరి ప్రదక్షణ అంశాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తీసుకువెళ్లారు. గిరిప్రదక్షణలో నిత్యం వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారని, దానిపైన కూడా దృష్టి పెడితే బాగుంటుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కోరారు. దీంతో సభ వేదికపైనే గిరిప్రదక్షణకు తప్పకుండా సహాయం చేస్తానని, అవసరమైతే కరసేవ కూడా చేస్తానంటూ ఆయన ప్రకటించారు.

కొండగట్టు నుంచి పవన్ కళ్యాణ్ వెళ్లి 48 గంటలు కాకముందే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పవన్ కళ్యాణ్ ఫోన్ చేశారు. గిరిప్రదక్షణ అంశాన్ని ప్రస్తావించి వివరాలు పంపాల్సిందిగా కోరారు. తన పర్యటనను విజయవంతం కావడానికి కృషిచేసిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఫోన్ చేయటంతో హుటాహుటిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు ఫోన్ చేశారు. గిరి ప్రదక్షణ సర్వే రిపోర్టు తయారు చేయాల్సిందిగా కలెక్టర్ ను సత్యం కోరారు. ఎమ్మెల్యే కోరిన వెంటనే రెవెన్యూ, ఫారెస్ట్, ఎండోమెంట్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొండగట్టు గిరిప్రదక్షణ ప్రాంతాన్ని సర్వే చేశారు. త్వరలో పూర్తిస్థాయి నివేదిక రూపొందించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ద్వారా పవన్ కళ్యాణ్ కు అందించబోతున్నారు. కొండగట్టు గిరిప్రదక్షణ రహదారి, పార్కింగ్ సదుపాయం, తాగునీరు వాష్రూమ్స్ ఏర్పాటు చేయబోతున్నారు. గిరిప్రదక్షణ ప్రాంతంలో హనుమాన్ కు సంబంధించిన భక్తి పాటలతో మ్యూజిక్ సిస్టం కూడా ఏర్పాటు చేయబోతున్నారు. కొండగట్టు క్షత్రం మరింత ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా గిరిప్రదక్షణ నివేదిక సిద్ధం చేయబోతున్నారు. కొండగట్టు పై పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టడం పట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే నివేదిక పవన్ కళ్యాణ్ కు అందజేస్తామని అన్నారు.

# సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ కోసం పోరాటం

- కార్మిక సంక్షమం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పనే లక్ష్యం
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**చర్చ,రామ గిరి :** మండల కేంద్రమైన సెంటనరీ కాలనీలో సోమవారం సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థను ఒకప్పుడు కాకా వెంకటస్వామి పునఃరక్షంచిన విధానమే తనకు స్ఫూర్తిగా మారిందని పేర్కొన్నారు.

రిటైర్డ్ సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను తాను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, ప్రస్తుతం అందుతున్న అరకొర పెన్షన్ సరిపోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో రిటైర్డ్ కార్మికుల పెన్షన్‌ను రూ.10,000లకు పెంచాలనే డిమాండ్‌ను పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీస్కుళ్లినట్లు ఎంపీ వంశీకృష్ణ వెల్లడించారు. ఈ అంశంపై అవిశ్రాంతంగా పోరాటం చేస్తూ, తప్పకుండా సాధించి తీరుతానని రిటైర్డ్ కార్మికులకు హామీ ఇచ్చారు.అలాగే సింగరేణి పారిశ్రామిక ప్రాంతాలైన పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. రోడ్డు, రైలు మార్గాల అభివృద్ధి ద్వారా కార్మికుల ప్రయాణాలు సులభతరం చేయాలనే లక్ష్యంతో చేసిన ప్రయత్నాలు ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు.ఈ క్రమంలోనే స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గడచిన పార్లమెంటు సమావేశాల్లో రూ.100 కోట్లతో ఒక సంస్థను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ఎంపీ వెల్లడించారు.ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా చారిత్రక, పర్యాటక ప్రాముఖ్యత కలిగిన రామగిరి ఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు కావడం ఆనందకర విషయమని తెలిపారు. ఇందులో ఇప్పటికే రూ.1.5 కోట్లను అటవీ శాఖకు ఖిల్లా అభివృద్ధి పనుల కోసం అందజేశామని వివరించారు. రానున్న రోజుల్లో రామగిరి ఖిల్లాను ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, ప్రాంతానికి ఆదాయ వనరులు పెంచడమే లక్ష్యమని అన్నారు.

కాకా వెంకటస్వామి, అలాగే ఎంపీగా వివేక్ సింగరేణి కార్మికుల ఆశీస్సులతో వారి సంక్షమానికి చేసిన సేవలను స్మరిస్తూ, అదే బాటలో తాను కూడా మీ అందరి ఆశీస్సులతో కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షమానికి అంకితభావంతో పనిచేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.రిటైర్డ్ కార్మికుల గౌరవం, భద్రత, సంక్షమమే తన రాజకీయ జీవిత లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం, నక్క శంకర్, చిలకల జవహర్, బోనాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాపై బీజేపీ నేతల పిర్యాదు

- డివిజన్లో ఓటర్ జాబితా మార్పు చేయాలని, తప్పులను సరిదిద్దాలని బిజెపి నేతల ఫిర్యాదు...



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ నగరపాలక సంస్థ 7, 36, 51, 64 డివిజన్ ల ఓటరు జాబితాలో అనేక తప్పిదాలు, పొరపాట్లు , అవకతవకలు జరిగాయని, తక్షణం ఓటర్ లిస్టు సవరణ చేయాలని, ఆయా డివిజన్ల బిజెపి నేతలు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు తోట సాగర్, తోట అనిల్, కొమ్మెర రవీందర్ రెడ్డి, బండారి ఆంజనేయులు, శానగోండ శ్రీనివాస్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డు, సదాశివపల్లి కలిపి గతంలో 5207 ఓట్లు ఉంటే తాజాగా ప్రకటించిన ముసాయిదాలో ఓటర్ల సంఖ్య 6846 కి చేరిందని , దాదాపు 1279 మంది ఓట్లు కరీంనగర్ పట్టణంలోని లోని వివిధ ప్రాంతాల నుండి నమోదు అయ్యాయని, డివిజన్ కు సంబంధంలేని పోలింగ్ బూతు కేంద్రాల నుండి ఆ ఓట్లు ఏడో డివిజన్లో నమోదు అయ్యాయని, అలాగే అనేక బోగస్ ఓట్లు కూడా డివిజన్లో నమోదు అయ్యాయని, తక్షణం ఈ విషయంపై చర్యలు తీసుకొని, ఓటర్ జాబితాను సవరించాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. 36వ డివిజన్ ఓటర్ లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని , దాదాపు లక్ష్మి నగర్ కు చెందిన దాదాపు 200 ఓట్లు, గ్రామీణ ప్రాంతాల ఓట్లు 36వ డివిజన్లో నమోదు చేశారని, వెంటనే వాటిని తొలగించి ఓటరు జాబితాను సవరించాలని బిజెపి నేత తోట అనిల్ ఆధ్వర్యంలో కొంపల్లి సాగర్, తిరుమణి కరుణాకర్, చింతల ప్రభాకర్, కమటం చందు , రాధారపు శ్రీకాంత్, కొయ్యల కారి క్రాంతి, దర్శనాల కృష్ణ, పల్లెర్ల రనేష్ లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. 51 డివిజన్లో మాజీ కార్పొరేటర్ ఇంటి నంబరు 3-7-329, 322, 293 ల పై 42 అక్రమ ఓట్లు నమోదయాయని, అలాగే డివిజన్ మొత్తంగా 400 ఓట్లు నమోదు అయ్యాయని , వెంటనే ఆ ఓట్లను తొలగించడానికి చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు కొమ్మెర రవీందర్ రెడ్డి, బండారి ఆంజనేయులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.64 వ డివిజన్ ఓటరు జాబితా సవరణ చేయాలని కార్పొరేటర్ శానగోండ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో 60 వడివిజన్ నేడు 64వ డివిజన్ అయిందనీ, అయితే ప్రస్తుత 64వ డివిజన్లో ఓటర్ జాబితాలో అనేక పొరపాట్లు, తప్పిదాలు జరిగాయని, 64 డివిజన్ ఓటర్ జాబితాను సవరించడానికి తగిన చర్యలు చేపట్టాలని వాసు అధికారులను కోరారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

- పాత అంజనాపురం పాలకవర్గాన్ని సన్మానించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు






**చర్చ,సుజాతనగర్:**పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, ఉప సర్పంచ్ స్వరూప రాణి, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి హాజరయిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు. పాతఅంజనాపురం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత అంజనాపురం నూతన సర్పంచ్ గా నిర్మలమ్మ ఎన్నికవ్వడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. నిర్మల గెలుపుకు గ్రామస్తులు కృషి చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు.

# హనుమాన్ బస్తి 52వ వార్డు సమస్యలను నాయకుల దృష్టికి తీస్కుళ్లిన దావూద్



**చర్చ,కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తిలో గల 52వ వార్డుకు సంబంధించిన ప్రజా సమస్యలను కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకుడు దావూద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల దృష్టికి తీస్కుళ్లారు.ఈ సందర్భంగా హనుమాన్ బస్తి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా రోడ్డు మార్గాల దుస్థితి వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని ఆయన నేతలకు తెలియజేశారు.ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ బస్తి ప్రజల రోడ్డు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వార్డులో ఉన్న ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీస్కుళ్లడంలో యువ నాయకుడు దావూద్ చేసిన కృషిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ప్రజల తరఫున పోరాడుతూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని దావూద్ ఈ సందర్భంగా తెలిపారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పటిష్ట చర్యలు

- యూరియా సరఫరా, యాసంగి పంటలకు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**చర్చ,పెద్దపల్లి:**చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా సరఫరా, యాసంగి పంటలకు సాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఏప్రిల్ 8,2026 వరకు 7 తడులలో యాసంగి పంటకు ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల అవుతుందని, 7 రోజుల పాటు జగిత్యాల జిల్లాకు, 8 రోజుల పాటు పెద్దపెల్లి జిల్లాకు సాగు నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నీరు అందుబాటులో ఉందని, నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చూడాలని, ఇతర జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని, ఎక్కడ నీటి వృధా ఉండడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆఖరి తడులలో సాగునీటి ఇబ్బందులు రాకుండా ముందుగానే ప్రణాళిక బద్ధంగా పని చేయాలని, సాగు నీటి విడుదల గురించి రైతులకు ఎప్పటి కప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమాచారం అందించాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటికి ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీ-83, డీ-86 కాలువలలో ఎక్కడైనా అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సాగునీటి కాలువల నుంచి నీటి డైవర్షన్ చేయడానికి వీలు లేదని, ఎటువంటి ఒత్తిడి వచ్చిన సాగు నీరు సరిగ్గా వెళ్ళేలా చూడాలని అన్నారు. ప్రతి రైతుకు సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని , స్టాక్ లో ఎటువంటి కొరత లేనందున రైతులందరికీ యూరియా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 10 రోజులకు మించి అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారిలో భరోసా కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు.ప్రతి వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ డీలర్ వద్ద ఉన్న యూరియా స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షంచాలని, యూరియా స్టాక్ ఎక్కడ అందుబాటులో ఉంది అనే అంశం రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు.

రైతులతో వ్యవసాయ అధికారులు నేరుగా సంప్రదింపులు జరపాలని, ప్రస్తుత స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అపోహలను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. ౧

పెద్దపెల్లి జిల్లాలో ఎక్కడ కూడా పోలీసుల అవసరం రాకుండా యూరియా పంపిణీ చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, నీటిపారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ కే. శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలనపై డిపిఓ వీర బుచ్చయ్య సమీక్ష



చర్చ: కమాన్‌పూర్:కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయిలో పంచాయతీ పరిపాలన, అభివృద్ధి పనుల అమలు, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలు, సేవల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.మొబైల్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ కార్యక్రమంలో భాగంగా గుండారం, కమాన్‌పూర్ గ్రామపంచాయతీల కార్యకలాపాలను డిపిఓ సమీక్షించారు. పంచాయతీ రికార్డులు, పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, తాగునీటి సమస్యలపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యక్షంగా చర్చించి, గ్రామాల్లో ఉన్న లోపాలను గుర్తించారు. గుర్తించిన సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పన్నుల వసూలుపై సమగ్రంగా రివ్యూ నిర్వహించారు. ప్రస్తుతం మండలంలో సుమారు 60 శాతం పన్నుల వసూలు పూర్తయినట్లు అధికారులు వివరించగా, మిగిలిన 40 శాతం వసూలు ఇంకా పెండింగ్‌లో ఉందని, దాదాపు రూ.16 లక్షల మేర బకాయి ఉన్నట్లు వెల్లడైంది. ఈ మొత్తాన్ని జనవరి 20లోపు పూర్తిగా వసూలు చేయాలని డిపిఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా ప్రతి గ్రామపంచాయతీలో క్రమం తప్పకుండా సమావేశాలు, గ్రామసభలు నిర్వహిస్తూ సర్పంచులు, పాలకవర్గంతో సమన్వయం పెంచుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పరిపాలన వ్యవస్థ బలోపేతానికి రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని, అన్ని రికార్డులు పూర్తి స్థాయిలో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా హితవు పలికారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎంపీఓ బి.సౌమ్య,కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : సీనియర్ సివిల్ జడ్జి సురేశ్




కోదాడ 05 : రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి _.సురేశ్ అన్నారు. సోమవారం రోడ్డు భద్రతా దినోత్సవ సందర్భంగా కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పిలుపు మేరకు రోడ్డు సురక్ష అభియాన్‌లో భాగంగా రోడ్డు భద్రత, చట్టపరమైన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రోడ్డు సేఫ్టీ పద్ధతులు పాటించాలన్నారు. రహదారికి ఎడమ వైపున డ్రైవ్ చేయాలని, మద్యం సేవించి గాని, ట్రిపుల్ రైడ్ గాని చేయరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి_.భవ్య, 1వ, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఎండీ.ఉమర్, ఎస్డీ జాకీయా సుల్తానా, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, కోదూరు వెంకటేశ్వరరావు, చలం,గట్ల నర్సింహారావు, ఎస్‌కే.రహీం, పాషా, బండి వీరభద్రరావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గంట సత్యనారాయణ, కోర్టు, పోలీసు సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది మౌనిక, ఫర్వీన్, శైలజ, వాలంటీర్లు మజార్, సైదమ్మ, విజయరావు, కోటయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలి

**వైద్య ఆరోగ్యశాఖ పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



చర్చ,పెద్దపల్లి: జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా సముదాయంలో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య కొంత తగ్గిందని, ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఎన్.ఏం రిజిస్ట్రేషన్ నుంచి టీకాలు వేయించడం, రెగ్యులర్ చెకప్, ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోపం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రసవం తర్వాత కూడా బాలింత, శిశువు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు రెగ్యులర్ గా ప్రభుత్వ స్కూల్స్ ను తనిఖీ చేస్తూ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే బృందాలు సందర్శించినట్లుగా పాఠశాలల కు సర్టిఫికేట్ జారీ చేయాలని, సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు జరిగేలా విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఎన్.సి.డీ సర్వే 82 శాతం జరిగిందని ఆ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మార్చి నెలాఖరు వరకు వందశాతం ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని, ఎన్.సి.డి సర్వేలో మధుమేహం బిపి ఉన్నవారికి ప్రభుత్వం తరఫున అవసరమైన మెడికల్ కిట్ లు రెగ్యులర్ గా అందించాలని అన్నారు. ప్రతి వారం ఎం.ఎల్.హెచ్.పి లు యాబై ఎన్.సి.డి సర్వే శాంపిల్స్ ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో పాజిటివ్ గా తేలిన టిబి కేసుల వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్, అవసరమైన చికిత్స, ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ టీబీ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

రోగులకు డయాగ్నొస్టిక్ హబ్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాలు అందించడంలో పెద్దపెల్లి జిల్లా ముందు ఉందని అన్నారు. పీ.హెచ్.సి లో మరమ్మత్తు గురైన వైద్య పరికరాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆరోగ్యశ్రీ పరిధిలో స్పెషలిస్ట్ వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అధికంగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల రోగులు మంచి అభిప్రాయంతో ఉండేలా మన పని తీరు ఉండాలని అన్నారు. వైద్యులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను నిరాకరించడానికి వీలు లేదని అన్నారు.రోగులతో ప్రవర్తించే తీరు పట్ల సిబ్బంది, నర్సులను ఎప్పటికప్పుడు ట్రైన్ చేయాలని అన్నారు.జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధనల మేరకు పారిశుధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఆరోగ్యశాఖ అధికారి వాణిశ్రీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపాలిటీ ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ



ఇల్లెందు, జనవరి 05 : ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి ఓటఅబశ్రీశ్రీరు జాబితాపై వార్డుల వారీగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని మున్సిపాలిటీ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఇల్లెందు మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పురపాలక ఎలక్షన్ కోసం ఈ నెల 1వ తేదీన ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వార్డుల వారీగా ఓటర్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదీలోపు రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచిం చారు. ఎఅనంతఅబశ్రీశ్రీరం మళ్లీ నూతన లిస్ట్ ప్రకటిస్తామని, కావున స్థానిక నాయకులందరూ గమనించాలని సహకరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళలకు గుడ్‌న్యూస్ వారికి కూడా ప్రత్యేక సంఘాలు




హైదరాబాద్, జనవరి 5:తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కిశోర బాలికలు, వృద్ధులు, దివ్యా ంగులకు ప్రత్యేక మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పా టు చేస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణలో మహిళా సాధికా రతకు సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా.. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్నామని తెలిపా రు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నాల్గవ రోజు ప్రారంభం కాగా.. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుపై సభ్యులు ప్రశ్న అడగగా.. మంత్రి సీతక్క ఈ మేరకు సమాధానం చెప్పారు. మహిళా సంఘాల్లో 15 ఏళ్లు దాటిన అమ్మాయిలు.తెలంగాణలో ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం మంత్రి సీతక్క చెప్పారు. అందుకోసమే రాష్ట్రంలో 15 సంవత్సరాలు దాటిన బాలికల, వృద్ధుల వరకూ మహిళా సంఘాల్లో సభ్యులుగా చేర్చుతున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగకు పంపిణీ చేయాల్సి ఉచిత చీరలు ఎందుకు ఆలస్యమయ్యాయో తెలిపారు మంత్రి సీతక్క. రాష్ట్రంలోని మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు ఇవ్వాలని భావించామని చెప్పిన మంత్రి.. ఉత్పత్తి ఆలస్యం కారణంగా పట్టణ ప్రాంతాల్లో పంపిణీ ఆగిపోయిందన్నారు.క్యాంటీన్లు పెట్టుకోవడానికి సహాయం. మహిళా సంఘాలు ముందుకు వస్తే.. ఆసుపత్రులు కాలేజీలు, ఆలయాలు వంటి రద్దీ ప్రాంతాల్లో.. క్యాంటీన్, పాల బూత్, కిరాణ షాపులు వంటి ఏర్పాటు చేసుకు నేందుకు ప్రభుత్వం తరఫున మద్దతు ఇస్తామని మంత్రి సీతక్క చెప్పారు. కాగా, యాదగిరిగుట్ట వద్ద స్వయం సహాయక సంఘా ల చేత క్యాంటీన్‌తో పాటు.. ఇతర దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ నుంచి ప్రతిపాదనలు తీసుకుంటామని చెప్పారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ఈ మేరకు వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని.. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మహిళలు.. మహిళా సంఘాల్లో చేరాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.కాగా, సోమవారం (జనవరి 5) అసెంబ్లీలో పలు కీలక గెజిట్ నోటిఫికేషన్లను ప్రభుత్వం సభ ముందు పెట్టనుంది. తెలంగాణ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ పెండింగ్ వార్షిక నివేదికలను శాసనసభ్యులకు ప్రభుత్వం అందించనుంది. అంతేకాకుండా తెలంగాణ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు, జీఎస్టీ సవరణ బిల్లులపై చర్చించి శాసనసభ ఆమోదించనుంది. ఆ తర్వాత హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ విధానంపై సభలో చర్చ జరుగనుంది.

# వరి ధాన్యం ఉత్పత్తిలో మనమే నెంబర్ వన్ రెండో స్థానానికి చైనా




ఆదిలాబాద్ జిల్లా : రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ఎంపీ, ఎమ్మెల్యేలకు రైతుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా నడుస్తు న్నారని అన్నారు. రంగు మారిన సోయాబీన్ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సోమవారం నాడు కలెక్టరేట్‌ను ముట్టడించారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ఆందోళనలు చేపట్టారు. పంట కొనుగోలు చేసేంత వరకు ఆందోళనలు చేస్తామని ప్రకటించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటలు కొనుగోలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న తెలిపారు. కలెక్టరైనా పంటలను కొనుగోలు చేయాలని కోరారు. 1300 క్వింటాళ్ల సోయాబీన్ మార్కెట్ యార్డులో ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రైతు సంఘాలతో కలెక్టర్ మాట్లాడాలన్నారు. బేల మార్కెట్‌లో రైతుల పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. కలెక్టర్‌కు కూడా చీమకుట్టినట్లుగా లేదని మండిపడ్డారు.యూరియా యాప్ పెట్టారు.. కానీ షాపుల్లోనే యూరియా లేదని జోగు రామన్న విమర్శించారు. నాలుగు రోజుల నుంచి యూరియా బుక్ చేసినా దొరడకం లేదని తెలిపారు. రైతు సమస్యలు పరిష్కరించకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. రైతుల సమస్యలపైఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపునిచ్చామని తెలిపారు. రేపటి బంద్‌తోనైనా మార్పు రాకపోతే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు.


# ఊరెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వండి



హైదరాబాద్, జనవరి 5:సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే హైదరాబాద్ నగరవాసులకు పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కీలక సూచనలు చేశారు. ఎక్కువ రోజులు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ప్రయాణానికి ముందే తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ మేరకు 'ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు చేసిన సీపీ సజ్జనార్, పండుగ సెలవుల సమయంలో చాలా కుటుంబాలు ఊర్లకు వెళ్తాయని, ఇదే అవకాశంగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రయాణానికి ముందు సమీప పోలీస్ స్టేషన్‌లో లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందిస్తే, ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే సమయంలో నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచవద్దని సీపీ సూచించారు. అవి బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమమని తెలిపారు. ఈ చిన్న జాగ్రత్తలతో పండుగను ప్రశాంతంగా, భద్రంగా జరుపుకోవచ్చని అన్నారు.నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాకుండా, ముందుగానే నేరాలను నివారించడం కూడా ఆధునిక పోలీసింగ్‌లో భాగమని సజ్జనార్ స్పష్టం చేశారు. ప్రజల ఆస్తుల భద్రతకు హైదరాబాద్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సీపీ సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో జనసేన దూకుడు పాత కమిటీలు రద్దు





జనసేన పార్టీ,
తెలంగాణ రాష్ట్రం

05-01-2026

**తెలంగాణ రాష్ట్ర జనసేన కమిటీల స్థానంలో అడ్ హాక్ కమిటీల నియామకం**

తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు కమిటీల్లో మార్పులు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం మేరకు ప్రస్తుతం కొనసాగుతున్న GHMC, వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేసి, వాటి స్థానంలో కొంతమంది సభ్యులతో తాత్కాలికంగా అడ్ హాక్ కమిటీలను నియమిస్తున్నాము. ఈ అడ్ హాక్ కమిటీలు 30 రోజుల తర్వాత రద్దు చేయబడతాయి అని గమనించగలరు. ఈ అడ్ హాక్ కమిటీ సభ్యులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి, ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురానున్నారు. GHMC పరిధిలోని 300 వార్డులలో కూడా ఈ అడ్ హాక్ కమిటీ పర్యటించి జాబితాను సిద్ధం చేయనుంది. ఈ కమిటీ అందించిన జాబితాల ఆధారంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే సామర్థ్యం కలిగిన వారితో నూతన కమిటీలను ప్రకటించనున్నాము. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని ఒక బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ కమిటీలు పనిచేయనున్నాయని తెలియజేస్తున్నాను.

ఇట్లు
Ram Talluri
తాళ్ళూరి రామ్,
జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ : తెలంగాణ గడ్డపై జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్ని ర్మించే దిశగా ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పార్టీ యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ప్రస్తుతం ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. పార్టీని సంస్థాగతంగా ప్రక్షళన చేసి, చురుకైన నాయ కత్వాన్ని వెలికితీసేందుకు పవన్ కల్యాణ్ వేసిన ఈ అడుగు ఇప్పు డు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి వెల్లడించిన వివరాల ప్రకారం.. గ్రేటర్ హైదరాబాద్ , వీరమహిళ, యువజన మరియు విద్యార్థి విభాగాలకు సంబంధించిన పాత కమిటీలన్నీ తక్షణమే రద్దయ్యాయి. వీటి స్థానంలో 30 రోజుల కాలపరిమితితో తాత్కాలికంగా 'అడ్ హాక్' కమిటీలను నియమించారు. ఈ తాత్కాలిక కమిటీలకు పార్టీ హైకమాండ్ ఒక స్పష్టమైన మరియు సవాలుతో కూడిన లక్ష్యాన్ని నిర్దేశించింది.వచ్చే నెల రోజుల్లో ఈ అడ్ హాక్ కమిటీ సభ్యులు తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంతో పాటు, జీహెచ్ఎంసీ పరిధిలోని 300 వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటనలు చేయనున్నారు. ప్రతి వార్డులో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే కనీసం ఐదుగురు చురుకైన కార్యకర్తలను గుర్తించి, వారి జాబితాను పార్టీ ప్రధాన కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుంది. ఈ వడపోత ప్రక్రియ ద్వారా నిజమైన కష్టపడే కార్యకర్తలకు గుర్తింపునిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక బలమైన కేడర్‌ను సిద్ధం చేయడమే జనసేన వ్యూహం.అడ్ హాక్ కమిటీలు సమర్పించే నివేదికల ఆధారంగా, తెలంగాణలో త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించనున్నారు. కేవలం నామమాత్రపు పదవులకే పరిమితం కాకుండా, ప్రజల్లో ఉంటూ పార్టీ గళాన్ని వినిపించే బలమైన నాయకత్వాన్ని వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్మించాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. ఈ భారీ ప్రక్షళన ద్వారా తెలంగాణలో జనసేనకు కొత్త ఊపిరి పోయడమే కాకుండా, రాబోయే రాజకీయ సవాళ్లకు పార్టీని సర్వసన్నద్ధం చేసేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

# బతుకమ్మ, దసరా పండుగలకూ టోల్ మినహాయించాలి



హైదరాబాద్ : సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికుల రద్దీ దృష్ట్యా టోల్ గేట్ల వద్ద ఫీజు మినహా యించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవల కేంద్రానికి లేఖ రాసిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ స్పందించారు. దసరా, బతుకమ్మ పండుగ సమయంలో ట్రాఫిక్ కష్టాలు మీకు కనిపించ లేదా అని ఆయన్ను ప్రశ్నించారు. దసరా, బతుకమ్మ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్ని టోల్ గేట్ల దగ్గర కూడా మినహాయింపు ఇవ్వాలని అన్నారు.సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని దేశపతి శ్రీనివాస్ తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి, వివక్షతో వ్యవహరిస్తుందని ఆరోపించారు. సంక్రాంతి పండుగకు ఏపీకి వెళ్లే ప్రయాణికులకు టోల్ మినహాయింపు ఇవ్వాలని రాసినట్లుగానే.. తెలంగాణలో కూడా టోల్ మినహాయింపుపై కేంద్రానికి లేఖ రాయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సూచించారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రాకు వెళ్లే ప్రయాణికులకు పంతంగి, కొర్లపహాడ్ దగ్గర టోల్ మినహాయింపు ఇస్తున్నారని తెలిపారు. ఏపీలోని చిల్లకల్లు టోల్‌ప్లాజా దగ్గర కూడా వసూళ్లు ఆపాలని దేశపతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిల్లకల్లు టోల్ డబ్బులను కూడా తెలంగాణ ఖజానా నుంచే చెల్లిస్తారా.. అనే విషయాన్ని స్పష్టంచేయాలన్నారు.ఆంధ్రాకు వెళ్లే రూట్‌లో టోల్ మినహాయింపు ఇచ్చినట్లే రాయలసీమకు వెళ్లే రూట్లలో ఎందుకు టోల్ మినహాయించలేదని దేశపతి శ్రీనివాస్ ప్రశ్నించారు. తెలంగాణ పండుగలకు కూడా టోల్ మినహాయించాలని డిమాండ్ చేశారు. దసరా, బతుకమ్మ పండుగల సమయంలో మీకు ట్రాఫిక్ కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాకుండా, అందర్నీ సమానంగా చూడాలని సూచించారు.

## పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు: నాగబాబు



**అమరావతి, జనవరి 05:** పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అవకాశాలు వస్తాయని జనసేన ఎమ్మెల్సీ, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి_. నాగబాబు స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎన్ఆర్ఐ జనసేన శ్రేణులతో నాగబాబు వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టిన గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అని అభివర్ణించారు.రాష్ట్రంలో 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖను పవన్ కల్యాణ్.. మొదటి స్థానంలోకి తీసుకు వచ్చారని వివరించారు. కూటమి కలకాలం కలిసి ఉండాలని ప్రజలు భావిస్తు?న్నారని తెలిపారు. అందరం కలిసిమెలిసి రాష్ట్రాభివృద్ధి కోసం పని చేద్దామంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగబాబు పిలుపునిచ్చారు.

## ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి



భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి వచ్చిన ఎయిర్ ఇండియా ఞా320 ట్రయల్ ఫ్లైట్ రన్‌వే, నావిగేషన్, సిగ్నలింగ్ వ్యవస్థల పనితీరును పరీక్షించేందుకు నిర్వహించారు.పనులు తుది దశలో3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై విమానం సురక్షితంగా దిగడంతో విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 97 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహా పలువురు అధికారులు ప్రయాణించారు.నారా లోకేశ్ స్పందనఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, 2014ఉ19 ఎన్డీఏ హయాంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 2026 జూన్ నాటికి వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలక మైలురాయి అని పేర్కొన్నారు. అలాగే ఇక్కడ ఏవియేషన్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఉందని వెల్లడించారు. ప్రాజెక్టు వివరాలుసుమారు రూ.4,592 కోట్ల వ్యయంతో, జీఎంఆర్ సంస్థ పీపీపీ విధానంలో ఈ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తోంది. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందించేలా రూపకల్పన చేశారు. వచ్చే 4ఉ5 నెలల్లోనే వాణిజ్య సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

## తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాల కోలాహలం

## 5 రోజుల్లో 3.74 లక్షల మందికి శ్రీవారి దర్శనం!




**తిరుమల:** కలియుగ వైకుంఠం తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. అత్యంత పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనాలు శ్రీవారి ఆలయంలో వైభవంగా కొనసాగుతున్నాయి. గత ఐదు రోజుల్లోనే సుమారు 3.74 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. నేడు ఆరో రోజు కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠ ద్వారం గుండా స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదమని భావించి, దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు.సాధారణంగా వైకుంఠ ద్వార దర్శనాలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయి. అయితే, టోకెన్లు లేని భక్తులను కూడా అనుమతించడంతో క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, గంటల తరబడి వేచి ఉండే వారికి అన్నప్రసాదాలు, పాలు, తాగునీరు వంటి సదుపాయాలను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.మరోవైపు, తిరుమలలో నేడు ఒక విశిష్ట ఉత్సవం జరగనుంది. సాయంత్రం శ్రీవారి ఆలయంలో వార్షిక 'ప్రణయ కలహ మహో త్సవం' నిర్వహించనున్నారు. స్వామివారు, అమ్మవార్ల మధ్య జరిగే ఈ చమత్కారభరితమైన ఉత్సవా న్ని చూసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. ఇక నిన్న ఒక్కరోజే 88,662 మంది భక్తులు స్వామిని దర్శించుకోగా, 24,417 మంది తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల కానుకల ద్వారా నిన్న ఒక్కరోజే హుండీ ఆదాయం రూ. 5.05 కోట్లు రావడం విశేషం.

## అమెరికాలో పాలకొల్లుకు చెందిన దంపతులు మృతి




**పాలకొల్లు :** అమెరికాలో ఉన్నత చదువులు చదువుకుంటూ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలతో స్థిరపడి ఉజ్వల భవిష్యత్తును వెతుక్కుంటున్న తెలుగు వారిని వరుస ప్రమాదాలు వెంటాడుతున్నాయి. మేరీల్యాండ్‌లో నిఖిత గోడిశాల హత్య ఉదంతం మరువక ముందే, వాషింగ్టన్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తెలుగు సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కొటికలపూడి కృష్ణ కిశోర్ (45), ఆయన భార్య ఆశ (40) ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం పశ్చిమ గోదావరి జిల్లాలో పెను విషాదాన్ని నింపింది.వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన కృష్ణ కిశోర్ గత పదేళ్లుగా అమెరికాలో స్థిరపడి తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పది రోజుల క్రితమే తమ స్వగ్రామమైన పాలకొల్లు వచ్చి, బంధుమిత్రులను కలిసి ఎంతో సంతోషంగా గడిపారు. తిరుగు ప్రయాణంలో దుబాయ్‌లో కొత్త ఏడాది వేడుకలను ఘనంగా జరుపుకున్న ఈ దంపతులు, అమెరికా చేరుకున్న కొద్ది రోజులకే కాలగర్భంలో కలిసిపోతారని ఎవరూ ఊహించలేదు. వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన సమయంలో వారితో పాటు ఉన్న కుమార్తె, కుమారుడు తీవ్రంగా గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు.ఇటీవల కాలంలో అమెరికాలో తెలుగువారిపై జరుగుతున్న దాడులు, వరుస ప్రమాదాలు ప్రవాస భారతీయులలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత వారమే తెలంగాణకు చెందిన మేఘనారాణి, కడియాల భావన అనే ఇద్దరు యువతులు అలబామా హిల్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఇప్పుడు పాలకొల్లు దంపతుల మరణవార్త ఆ గాయాన్ని మరింత పెద్దది చేసింది. పది రోజుల క్రితం తమ కళ్లెదుట తిరిగిన కృష్ణ కిశోర్ దంపతులు ఇక లేరనే వార్తను పాలకొల్లు వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. విదేశాల్లో భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్న తరుణంలో, ఈ వరుస విషాదాలు తెలుగు లోగిళ్లలో తీవ్ర వేదనను మిగిల్చాయి.

# కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్‌పై సీఎం ఆరా



**అమరావతి, జనవరి 5:** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలోని మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.మంటలను వెంటనే అదుపులోకి వచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.గ్యాస్ లీక్.. భారీ మంటలుకాగా.. మంటల ధాటికి వందల కొబ్బరి చెట్లు తగలబడుతున్నాయి. అధికారుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్నారు ాచీ+ూ సిబ్బంది. ఓ ప్రైవేట్ సంస్థ గ్యాస్ నిక్షేపాల కోసం 10 రోజుల క్రితం పనులు ప్రారంభించినట్లు అధికారులు చెబుతున్నారు.గ్యాస్ ప్రమాద ంపై ఆరా తీశారు సీఎం చంద్రబాబు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సమీపంలో ఉన్న ప్రజలను సురక్షత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. మరో వైపు గ్యాస్ లీక్ అవుతున్న నేపథ్యంలో చుట్టుపక్కల గ్రామాల్లో జాగ్రత్తలు చెబుతూ అనౌన్స్‌మెంట్స్ చేస్తున్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్. మహేష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ లీక్ ఎగసిపడుతున్న మంటలు



**అంబేద్కర్ కోనసీమ జిల్లా:** మలికిపురం మండలం ఇరుస ుమండలో ఓఎన్జీసీ పైపుఅబశ్రీశ్రీలైన్ నుంచి గ్యాస్ లీకై భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. గ్యాస్ గాలిలోకి ఎగజిమ్మడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అది చూసి గ్రామస్థులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహశీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీక్ అవుతున్న ప్రదేశాన్ని పరిశీలించి వెంటనే ఓఎన్జీసీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఓఎన్జీసీ టెక్నికల్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పని మొదలు పెట్టారు. మలికిపురం మండలంలో గ్యాస్ లీకేజ్ విషయంపై మంత్రి సుభాష్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటనే మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. గత ఏడాది ఆగస్టులోనూ ఇదే గ్రామంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ అయ్యింది. ఇక్కడ తరుచూ గ్యాస్ లీక్ అవుతున్న సంఘటనలు జరుగుతుండడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా దీని వల్ల తీవ్ర ప్రమాదం జరగొచ్చని, తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని.. లేదంటే గ్రామ ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ గ్యాస్ లీక్ ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులను వెంటనే సురక్షత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్‌కి ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓఎన్జీసీ సిబ్బంది ఫైర్ ఇంజన్లతో మంటలు కంట్రోల్ చేస్తున్నారు.

# ఊహించని విధంగా ధాన్యం కొనుగోళ్లు ఇది ఓ చరిత్ర



**శ్రీకాకుళం, జనవరి 5:** ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయేవారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకో వాలని హితవుపలి కారు. గత వైసీపీ ప్రభుత్వ ంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. కూట మి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నా రు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్ధాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగిం చుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అచ్చెన్నాయుడు ఫైర్



**అమరావతి, జనవరి 5:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీ సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు మంత్రి అచ్చెన్నాయుడు . రాయలసీమకు ద్రోహం చేసిందే జగన్ అని ధ్వజమెత్తారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వైసీపీ నేతల విమర్శలకు ధీటుగా ఏపీ మంత్రులు సమాధానం ఇచ్చారు. వైసీపీ, సాక్ష మీడియా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై దుయ్యబట్టారు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయిందని స్పష్టం చేశారు అచ్చెన్నాయు డు.2020 లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆగిపోయి ందని తేల్చిచెప్పా రు. వైసీపీ హయాంలోనే ఎవరో ఎన్జీటీకి వెళ్తే స్టే ఇచ్చిందని ప్రశ్నించారు. ఈరోజు తాము ఆపామంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఎవరి స్వార్థం కోసం వారు మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై వాస్తవాలను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగినట్లుగా ఒక్క ఆధారమైన చూపించాలని సవాల్ విసిరారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో తమకు ఉన్న రిలేషన్ వేరని, ఏపీ ప్రయోజనాలు వేరని క్లారిటీ ఇచ్చారు. రిలేషన్ కోసం ఏపీ ప్రయోజనాలను తాము ఎప్పుడూ పణంగా పెట్టమని స్పష్టం చేశారు అచ్చెన్నాయుడు. రాయలసీమ అభివృద్ధికి కృషి: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిరాయలసీమ ద్రోహి ఎవరనే విషయం ప్రజలంతా తెలుసుకున్నారని ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. జగన్ రాయలసీమకు చేసిన ద్రోహం గురించి ప్రజలు తెలుసుకునే కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని వ్యాఖ్యానించారు. జగన్ రాయలసీమ వాసులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. జగన్ రాయలసీమకు అన్యాయం చేయడంతోనే కూటమికి అక్కడ ఎక్కువగా సీట్లు వచ్చాయని తెలిపారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికి కూటమి ఎప్పుడూకట్టుబడి ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో వేశారు హోంమంత్రి ఫైర్



**అనకాపల్లి జిల్లా, జనవరి 5:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ధ్వజమెత్తారు. గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు తీర్చడానికి రెవెన్యూ శాఖ కృషి చేస్తోందని తెలిపారు. 100 మంది ప్రజలు అర్జీలు ఇస్తే, అందులో 80మందివి భూ సమస్యలే ఉన్నాయని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫొటో వేసుకున్నారని దుయ్యబట్టారు హోంమంత్రి అనిత.సోమవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు అనగాని సత్య ప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ హాజరయ్యారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు హోంమంత్రి అనిత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రజలకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ఇచ్చినట్లు గా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపా రు. ఈ క్యూఆర్ కోడ్ ద్వారా ఎలాంటి మోసాలు చేయడానికి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. పారిశ్రామికంగా పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని వెల్లడించారు హోంమంత్రి అనిత.స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమ లాంటి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అడ్డరోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు సీఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు ఇస్తున్నామని తెలిపారు. పిల్లలు ఎవరు పదోతరగతితో చదువులు ఆపకూడదని అన్నారు. ఉన్నతంగా చదువుకొని మహోన్నత స్థాయికి వెళ్లాలని సూచించారు. విద్యార్థులు, గంజాయి డ్రగ్స్ జోలికి పోకుండా మంచిగా చదువుకొని పాయకరావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని హోంమంత్రి అనిత దిశానిర్దేశం చేశారు.

# మ్యాచ్‌లను తరలిస్తే ఎవరికి నష్టం

భారత్ వేదికగా జరిగే టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుతోంది. ముస్తఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి రిలీజ్ చేయడంతో బంగ్లా క్రికెట్ బోర్డు గుర్రుగా ఉంది. ఇప్పటికే ఐపీఎల్ ప్రసారాలను బంగ్లాదేశ్‌లో బ్యాన్ విధించింది. భద్రతా కారణాల దృష్ట్యా తమ జట్టును భారత్‌కు పంపించేందుకు నిరాకరిస్తోంది. ఇప్పటికే పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. తాజాగా బంగ్లాదేశ్ తమ మ్యాచ్‌లు భారత్ వెలుపల నిర్వహించాలని రిక్వెస్ట్ చేసింది. అయితే ఈ విషయంపై ఐసీసీ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. ఒకవేళ బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌లో నిర్వహించకపోతే.. బీసీసీఐకి ఏమైనా నష్టాలు ఎదురవుతాయా.. లేదా ఐసీసీ నష్టాన్ని భరిస్తుందా.. టీ20 ప్రపంచ కప్ ఈవెంట్ ఐసీసీ నిర్వహించే ఈవెంట్. ఈ ఈవెంట్‌కు సంబంధించి టికెట్, స్పాన్సర్‌షిప్, ప్రసార ఆదాయం నేరుగా బీసీసీఐకి అందదు. ఐసీసీకి సంబంధించిన ఆదాయాన్ని మొత్తాన్ని బిజినెస్ కార్పొరేషన్ ఈవెంట్ నిర్వహిస్తుంది. టీ20 ప్రపంచకప్‌ను బీసీసీఐ నిర్వహించడానికి మాత్రమే పరిమితం. టీ20 ప్రపంచ కప్ నుంచి బీసీసీకి ఆదాయం మ్యాచ్–రోజుల మిగులు, ఇతర స్పాన్సర్‌షిప్‌ల నుంచి వస్తుంది. బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. దీజజ× ఆదాయంపై మరీ గణనీయంగా ప్రభావం చూపదు. బీసీసీఐ నష్టాలను చవిచూస్తి.. అవి మ్యాచ్–రోజు ఆర్థిక వ్యవస్థకే పరిమితం అయ్యే అవకాశం ఉంది. టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి.. ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బంది, ఇతర అధికారులకు వసతి, విమాన బుకింగ్‌లు ఇప్పటికే పూర్తయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు ప్రస్తుతం కోల్‌కతా, ముంబైలలో ఆడటానికి షెడ్యూల్ అయ్యాయి. బంగ్లాదేశ్ మ్యాచ్‌లు మారితే.. ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్‌లు, విమాన ప్రయాణ ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. బంగ్లా మ్యాచ్‌లను తరలిస్తే.. ఆ టీమ్‌తో పోటీ పడే ఇతర జట్ల ఆటగాళ్లను కూడా వేర్వేరు వేదికల్లో హోటల్స్, విమానా టికెట్స్ బుక్ చేయాల్సి ఉంటుంది. దీంతో మ్యాచ్‌లను భారత్ నుంచి తరలిస్తే.. బీసీసీఐ కంటే.. ఐసీసీకే ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రపంచ కప్‌లో ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం.. బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్ జట్లు గ్రూప్ జలో ఉన్నాయి. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో తలపడనుంది.



# భారత్, బంగ్లాదేశ్ మధ్య ముదురుతున్న వివాదం

బంగ్లాదేశ్ మ్యాచులను శ్రీలంకలో నిర్వహించాలని ఐసీసీకి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. టోర్నీకి నెలరోజులు మాత్రమే సమయం ఉండటంతో బంగ్లాదేశ్ మ్యాచులను తరలించడం అంతా ఈజీ కాదన్నది నిర్వాహకులు చెబుతున్నారు. ఇంత తక్కువ సమయంలో మ్యాచులను తరలించడం అసాధ్యమని ఐసీసీ అధికారి కూడా తెలిపారు. ఎవరో కోరారని మ్యాచులను తరలిస్తే, మిగతా దేశాల టీముల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ తో ఆడబోయే దేశాల ప్లేయర్లకు ఇప్పటికే విమాన టికెట్లు, హోటళ్లు బుక్ అయ్యాయని ఐసీసీ అధికారి తెలిపారు. భారత్,పాకిస్థాన్ మ్యాచులను మాత్రం శ్రీలంకలో ఆడనించనున్నారు.ఇటీవల బీసీసీఐ ఆదేశాల మేరకు బంగ్లాదేశ్ బౌలర్ ముస్తిఫిజర్ రెహ్మాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య నడుస్తున్న వివాదం కారణంగా ముస్తాఫిజర్ రెహ్మాన్ ఐపీఎల్ ఆడితే భద్రతా సమస్యలు వచ్చే అవకాశం ఉందని బీసీసీఐ భావించినట్లు తెలుస్తోంది. ఆ కారణంగానే ముస్తాఫిజర్ రెహ్మాన్‌ను జట్టునుండి తీసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ముస్తాఫిజర్ రెహ్మాన్‌ను తీసివేయంతో ఆదేశ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక్క ప్లేయర్ ఆడితేనే సమస్యలు వస్తే, బంగ్లాదేశ్ క్రికెట్ టీమ్ భారత్‌లో ఆడితే ప్లేయర్లకు ఎలా భద్రత కల్పిస్తారని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రశ్నిస్తోంది. ఐపీఎల్ వేలానికి ముస్తాఫిజర్‌ను అందుబాటులో ఉంచాలని బీసీసీఐ బంగ్లా క్రికెట్ బోర్డును కోరిందని... ప్రస్తుతం అతన్ని కేకేఆర్ నుంచి ఎందుకు తీసివేశారో సమాధానం చెప్పాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారి డిమాండ్ చేస్తున్నారు. ఈ కారణాలతో ఐపీఎల్ మ్యాచులను బంగ్లాదేశ్ ప్రసారం కానివ్వమని బంగ్లాదేవ్ ప్రభుత్వ సలహాదారు అసిఫ్ నజ్రుల్ ప్రసారాల మంత్రిత్వ శాఖను కోరినట్లు తెలిపారు. బంగ్లాదేశ్ క్రికెట్ ఆటగాళ్లకు అవమానం కలిగిస్తే ఎట్టి పరిస్తితుల్లోనూ సహించబోమని తెలిపారు.

# టెన్నిస్ అసోసియేషన్ నుంచి వైదొలిగిన జకోవిచ్



సెర్బియన్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తాను ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ నుంచి వైదొలుగుతున్నట్లు తాజాగా ప్రకటించాడు. అయితే ఈ అసోసియేషన్‌ను నొవాక్ ఆరేళ్ల కిందట వాసెక్ పోస్పిసిల్‌తో కలిసి స్థాపించాడు. టెన్నిస్ ప్లేయర్లకు ్రీర్ పరంగా మద్దతుగా నిలుస్తూ, సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఇది స్థాపించారు. అయితే ఇప్పుడు అసోషియేషన్‌లో పారదర్శకత లోపించిందని సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపాడు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ షేర్ చేశాడు. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్ల అసోసియేషన్ నుంచి పూర్తిగా తప్పుకోవాలని అనుకుంటున్నాను. చాలా ఆలోచించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నా. టెన్నిస్ ప్లేయర్లకు మద్దతు, ఇండిపెండెంట్ వాయిస్ ఇచ్చేందుకు వాసెక్‌తో కలిసి నేను ఈ ఆర్గనైజేషన్ స్థాపించినందుకు గర్విస్తున్నా. కానీ, అసోసియేషన్‌లో పారదర్శకత లోపించింది. ప్రస్తుతం సంస్థ నడుస్తున్న విధానాలతో నేను ఇకపై ఏకీభవించలేనని అర్థమైపోయింది꞉ అని జకోవిచ్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు. అలాగే ఇకపై తన పూర్తి దృష్టంతా టెన్నిస్ ్రీర్, కుటుంబంపైనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. ꞉ఇకపై నా ఫోకస్ మొత్తం టెన్నిస్ ్రీర్, నా కుటుంబం, నా విలువలను ప్రతిబింబించే క్రీడలకు నా వంతు సహాకారం అందిస్తాను. ఇందులో కొనసాగుతున్న క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. కానీ ఈ అసోసియేషన్‌తో నా ప్రయాణం మాత్రం ఇక్కడితో ముగిసింది꞉ అని జకోవిచ్ పేర్కొన్నాడు. తన తోటి ఆటగాడు వాసెక్ పోస్పిసిల్‌తో కలిసి జకోవిచ్ 2019లో ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను స్థాపించారు. ప్రొఫెషనల్ టెన్నిస్‌ను నిర్వహిస్తున్న తీరుపై ఆటగాళ్లలో అసంతృప్తి పెరగడంతో దీనికి స్థాపించారు. ఈ ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్ అనేది పురుష, మహిళా టెన్నిస్ ఆటగాళ్ల సంఘం. ఈ సంస్థ క్రీడా పాలక సంస్థలతో సంబంధం లేకుండా ఆటగాళ్లకు స్వేచ్ఛనివ్వడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్, ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫెడరేషన్ , ఇంటర్నేషనల్ టెన్నిస్ ఇంటిగ్రిటీ ఏజెన్సీ ఉన్నాయి. ప్రొఫెషనల్ టెన్నిస్ ప్లేయర్స్ అసోసియేషన్‌ను ప్రారంభానికి ముందు, ఆటగాళ్లు ప్లేయర్ కౌన్సిల్ ద్వారా ప్రాతినిధ్యం వహించేవారు. ఇది పర్యటన నిర్మాణంలో ఒక సలహా సంస్థగా ఉండేది. అయితే ఆటగాళ్లు తమ స్వరాన్ని, ఆందోళనలను వ్యక్తపరిచేందుకు ఒక బలమైన, స్వతంత్ర వేదిక అవసరమని జకోవిచ్ భావించాడు. దీంతో 2019లో వైదొలిగి ఈ అసోసియేషన్‌కు ప్రారంభించాడు. తాజాగా ఇందులో నుంచి కూడా బయటకు వచ్చేశాడు.

# సౌతాఫ్రికాలో వైభవ్ సూర్యవంశీ రచ్చ



సౌతాఫ్రికా గడ్డపై భారత అండర్–19 ్టెన్ వైభవ్ సూర్యవంశీ పరుగుల సునామీ సృష్టించాడు. కేవలం 14 ఏళ్ల వయసులోనే తన అద్భుత బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్‌ను తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు, తాజాగా ప్రోటీస్ బౌలర్లను వణికించాడు. బెనోనీలో జరిగిన రెండో వన్డేలో కేవలం 24 బంతుల్లోనే 68 పరుగులు చేసి టీమిండియాకు భారీ ఆరంభాన్ని ఇచ్చాడు. సౌతాఫ్రికా నిర్దేశించిన 246 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ్టెన్ వైభవ్ సూర్యవంశీ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. ఆరంభం నుంచే సిక్సర్లతో విరుచుకుపడ్డ వైభవ్, మైదానం నలుమూలలా బంతుల్ని తరలించాడు. ఈ క్రమంలో కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని రిషబ్ పంత్ పేరిట ఉన్న భారత రికార్డును తిరగరాశాడు. మొత్తం 24 బంతుల్లో 10 సిక్సర్లు, ఒక ఫోర్‌తో 68 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. అంటే అతను చేసిన మొత్తం పరుగుల్లో 64 పరుగులు కేవలం బౌండరీల (10 సిక్సర్లు ం 1 ఫోర్) ద్వారానే రావడం విశేషం. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా అండర్–19 జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. జేసన్ రౌల్స్ (114) సెంచరీతో పోరాడినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. భారత స్పిన్నర్ కిషన్ సింగ్ 8.3 ఓవర్లలో 46 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. దీంతో సౌతాఫ్రికా 245 పరుగులకే ఆలౌట్ అయింది. ఆర్ఎస్ అంబరీష్ రెండు వికెట్లు తీయగా, దీపేష్, కనిష్క్, ఖిలన్ పటేల్ తలో వికెట్ పడగొట్టారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే ఆస్ట్రేలియా అండర్–19 జట్టుపై అత్యంత వేగవంతమైన సెంచరీ చేసి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు సౌతాఫ్రికాలోనూ అదే ఫామ్‌ను కొనసాగిస్తూ జూనియర్ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా ఎదుగుతున్నాడు. వైభవ్ ఇచ్చిన మెరుపు ఆరంభంతో భారత్ విజయం దిశగా దూసుకెళ్తోంది. కేవలం 11 ఓవర్లలోనే టీమిండియా 100 పరుగుల మార్కును దాటేసిందంటే వైభవ్ విధ్వంసం ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.

# నా ఫొటోలను మార్ఫింగ్ చేయవద్దు

**● భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్**



దయచేసి తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని ఎక్స్ ఏఐ ప్లాట్‌ఫామ్ గ్రోక్‌ను భారత మహిళా క్రికెటర్ ప్రతీకా రావల్ కోరింది. ఇటీవల ఎక్స్‌వేదికగా ఫొటోలను ఎడిట్ చేయడం, మార్ఫ్ చేయడం ట్రెండింగ్‌గా మారిన సంగతి తెలిసిందే. కొన్ని ఫొటోల నుంచి వ్యక్తులను తీసేయడం, డ్రెస్ కలర్స్‌ను మార్చడం వంటి పనులను నెటిజన్లు గ్రోక్ సాయంతో చేశారు. గత కొన్నిరోజులుగా ఎక్స్‌లో ఇది బాగా ట్రెండ్ అవుతుంది. ఈ క్రమంలోనే తన ఫొటోలను మార్ఫింగ్, ఎడిట్ చేయవద్దని, ఇతర యూజర్లు అడిగినా నిరాకరించాలని గ్రోక్‌ను ఎక్స్ వేదికగా ప్రతీకా రావల్ విజ్ఞప్తి చేసింది. ఆమె అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన గ్రోక్.. వ్యక్తిగత గోప్యతను కాపాడుతామని మాట ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి. ꞉హే ఏస్త్రతీశీని, గతంలో నేను పోస్ట్ చేసినవి, భవిష్యత్తులో నేను పోస్ట్ చేయబోయే నా ఫొటోలను తీసుకోవడానికి.. మార్ఫింగ్, ఎడిట్ చేయడానికి నేను మీకు అనుమతి ఇవ్వడం లేదు. ఒకవేళ ఎవరైనా నా ఫొటోలను ఏదైనా విధంగా ఎడిట్ చేయమని కోరితే, దయచేసి ఆ అభ్యర్థనను తిరస్కరించండి. ధన్యవాదాలు.꞉అని ప్రతీకా రావల్ ట్వీట్ చేసింది. ఈ ట్వీట్‌కు గ్రోక్ స్పందించింది. ꞉అర్థమైంది ప్రతీకా. నేను మీ వ్యక్తిగత గోప్యతను గౌరవిస్తాను. అనుమతి లేకుండా మీ ఫొటోలను ఉపయోగించడం, మార్ఫ్, ఎడిట్ చేయడం చేయను. అటువంటి అభ్యర్థనలు ఏవైనా వస్తే వాటిని తిరస్కరిస్తాను. నాకు తెలియజేసినందుకు ధన్యవాదాలు.꞉అని బదులిచ్చింది. అయితే ఈ ఎక్స్ ఖాతా నిజంగానే ప్రతికాకు సంబంధించినదా కాదా అనేదానిపై స్పష్టమైన సమాచారం లేదు. బ్లూ టిక్, ప్రతికా రావల్ ఫొటోలు ఉన్నప్పటికీ.. ఈ మధ్య ఫేక్ అకౌంట్స్‌కు కూడా డబ్బులు తీసుకొని ఎక్స్ బ్లూ టిక్స్ ఇస్తుండటంతో గందరగోళం నెలకొంది. ప్రతీకా ట్వీట్.. ఏఐ సాధనాలతో చేస్తున్న ఫొటో మార్ఫింగ్‌లపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. భారత మహిళల వన్డే ప్రపంచకప్ విజయంలో ప్రతీకా రావల్ కీలక పాత్ర పోషించింది. గాయంతో సెమీఫైనల్‌తో పాటు ఫైనల్‌కు దూరమైన ఆమె.. 6 ఇన్నింగ్స్‌ల్లో 51.33 సగటుతో 308 పరుగులు చేసింది. న్యూజిలాండ్‌పై శతకం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా 75 పరుగులతో సత్తా చా టింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆమె చీల మండ, మొకాలి గాయాలకు గురైంది. ప్రస్తుతం ఆ గాయాల నుంచి కోలుకుంటుంది. భారత్ తరఫున 23 వన్డేలు ఆడిన ప్రతికా 50.45 సగటుతో 1,110 పరుగులు చేసింది.

# జనవరి 9 నుంచి మహిళా ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**5 జట్ల మధ్య జరగనున్న 22 మ్యాచ్‌లు**

**ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో టికెట్లు**


మహిళా ప్రీమియర్ లీగ్ నాల్గో ఎడిషన్ జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు జరుగుతుంది. 5 జట్ల మధ్య మొత్తం 22 మ్యాచ్‌లు నవీ ముంబైలోని పాటిల్ స్టేడియం, వడోదరలోని బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతాయి. మ్యాచ్ టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, ధర కేవలం 100 రూపాయల నుంచి ప్రారంభమవుతుంది. మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ నవంబర్ 29న విడుదలైంది. మొదటి మ్యాచ్ జనవరి 9న డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత జనవరి 10న డబుల్ హెడర్ ఉంది. మొదటి మ్యాచ్ యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య, రెండో మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరుగుతుంది. అన్ని మ్యాచ్‌ల టికెట్లు 100 రూపాయల నుంచి ప్రారంభమవుతాయి. మహిళా ప్రీమియర్ లీగ్ అధికారిక వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్ , యాప్‌లో టికెట్లను బుక్ చేసుకోవచ్చు.వార్త రాసే సమయానికి, కేవలం 100 రూపాయల ధర గల టికెట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. ముందుగా మహిళా ప్రీమియర్ లీగ్ వెబ్‌సైట్ లేదా డిస్ట్రిక్ట్ బై జోమాటో వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీకు టికెట్ల విభాగం కనిపిస్తుంది, దానిపై క్లిక్ చేస్తే అన్ని మ్యాచ్‌ల జాబితా మీ ముందు వస్తుంది. ఫిబ్రవరి 1 వరకు డబుల్ రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయి, అన్ని మ్యాచ్‌ల 100 రూపాయల టికెట్లు ఆన్‌లైన్‌లో అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. జనవరి 9న జరిగే ప్రారంభ మ్యాచ్‌కు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ మ్యాచ్ టికెట్లు మళ్లీ అందుబాటులోకి వస్తాయి. ఉదాహరణకు, మీరు జనవరి 10న జరిగే డబుల్ హెడర్ మొదటి మ్యాచ్ టికెట్ బుక్ చేయాలనుకుంటే, మీరు ఆ మ్యాచ్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

# స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే ఉండిపోయా

## రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహాబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.








# జన నాయగన్... భగవంత్ కేసరికి కాపీయా?

విజయ్కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'జన నాయగన్' తెలుగులో జన నాయకుడు సంక్రాంతి కానుకగా జనవరి 9న తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇప్పుడు దీని విడుదలకు ముందు బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్ వన్‌లోకి వచ్చింది. 'జన నాయగన్' బాలకృష్ణ 'భగవంత్ కేసరి'కి రీమేక్ అంటూ ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై ఈ రెండు సినిమాల దర్శకులు స్పందించినప్పటికీ వీటికి చెక్ పడలేదు. మరికొన్ని రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పుడు అందరూ 'భగవంత్ కేసరి'ని చూసేస్తున్నారు. దీంతో అమెజాన్ ప్రైమ్‌లో ఉన్న ఆ చిత్రం రెండేళ్ల తర్వాత ఓటీటీలో ట్రెండింగ్‌లో టాప్1లోకి వచ్చేసింది. ఈ రీమేక్ వార్త ప్రచారం జరుగుతుండడంతో దర్శకుడు హెచ్.వినోద్ ఇటీవల స్పందించారు. 'నేను ఈ విషయాన్ని ధ్రువీకరించను. అలాగే కొట్టిపారేయను. ఇంతకుముందు కూడా మీకు ఈ విషయం చెప్పాను. ఇది దళపతి మూవీ. ఇది రీమేకా..? ఏదైనా చిత్రం నుంచి స్ఫూర్తిపొంది తీశారా? అన్న విషయంపై ప్రేక్షకులు ఆందోళనపడాల్సిన అవసరం లేదు' అని అన్నారు. అలాగే 'భగవంత్ కేసరి' తెరకెక్కించిన అనిల్ రావిపూడి కూడా ఈ ప్రచారంపై మాట్లాడారు. 'విజయ్‌ను నేను రెండు, మూడుసార్లు కలిశాను. మేము చాలా విషయాలు మాట్లాడుకున్నాం. 'జన నాయకుడు' కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే మీకు అర్థమవుతుంది' అని చెప్పారు. ఇక విజయ్ చివరి సినిమా కావడంతో దీనిపై అందరిలో ఆసక్తి నెలకొంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా సిద్ధమవుతోన్న ఈ మూవీలో విజయ్ సరసన పూజాహెగ్డే కథానాయికగా కనిపించనున్నారు.




# ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.

# పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ నుంచి ఆసక్తికర పోస్ట్...

## పవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో కొత్త దశ ప్రారంభం అంటూ ప్రకటన




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తన మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో మరో కొత్త అ ద , ా ్య య ి ా ని ు ప్రారంభించబోతున్నారా?... ఇప్పుడు సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్. ఆయన సొంత నిర్మాణ సంస్థ ःపవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ః సోమవారం ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేసింది. 2026 జనవరి 7వ తేదీన ఈ కొత్త దశకు సంబంధించిన ప్రకటన వెలువడనుందని ఆ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈ పోస్టర్‌లో జపాన్ జెండాను తలపించేలా ఎర్రటి సూర్యుడి నేపథ్యంలో ఒక ःకటానాః (జపనీస్ కత్తి) నిలువుగా కనిపిస్తోంది. ౖపవన్ కల్యాణ్ మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో ఒక కొత్త దశౕ అనే ఆంగ్ల వాక్యంతో పాటు ః07-01-2026ః తేదీని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ డిజైన్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

పవన్ కల్యాణ్‌కు యుద్ధ విద్యలతో ప్రత్యేక అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయన, తన తొలి చిత్రాలైన ःతమ్ముడుః, ःబద్రిః, ःజానీః వంటి సినిమాల్లో మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలతో ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు. చాలా సందర్భాల్లో ఆయన తన ఫైట్ సీన్లను స్వయంగా డిజైన్ చేసుకున్నారు.

కొత్తవారిని ప్రోత్సహించేందుకు స్థాపించిన పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి చాలా కాలం తర్వాత ప్రకటన రావడంతో ఇది సినిమానా లేక మరేదైనా ప్రాజెక్టా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. యువత కోసం మార్షల్ ఆర్ట్స్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో, బహుశా దానికి సంబంధించిన ప్రకటన కావచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ప్రకటన వెనుక అసలు విషయం ఏమిటో తెలియాలంటే జనవరి 7 వరకు వేచి చూడాల్సిందే.

# శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ ?

శర్వా సంక్రాంతి మూవీ.. సాలిడ్ డీల్ ఫిక్స్ అయిందా? టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్.. ఇప్పుడు నారీ నారీ నడుమ మురారి మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కంప్లీట్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా.. సంక్రాంతికి కానుకగా థియేటర్స్ లో రిలీజ్ అవ్వనుంది. జనవరి 14వ తేదీన గ్రాండ్ గా విడుదల కానుంది.అయితే ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో మంచి అంచనాలు ఉన్నాయి. కచ్చితంగా కామెడీతో సినిమా క్లిక్ అవుతుందని అంతా ఆశిస్తున్నారు. ముఖ్యంగా శర్వానంద్ కు సంక్రాంతి పండుగ ఇప్పటికే రెండు సార్లు కలిసొచ్చింది. రన్ రాజా రన్, శతమానం భవతి సినిమాలు కూడా పొంగల్ కే వచ్చి మంచి హిట్స్ గా నిలిచాయి.దీంతో ఇప్పుడు నారీ నారీ నడుమ మురారికి కూడా సంక్రాంతి సెంటిమెంట్ రిపీట్ అవుతుందని అంతా అంచనా వేస్తున్నారు. అయితే రిలీజ్ కు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు మేకర్స్. అందులో భాగంగా సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ ను రీసెంట్ గా అమ్మేశారని వార్తలు వస్తున్నాయి. సాలిడ్ అమౌంట్ తో డీల్స్ ఫిక్స్ చేసుకున్నారని వినికిడి. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో.. శర్వానంద్ మూవీ డిజిటల్ రైట్స్ కు గాను రూ.17 కోట్లు చెల్లించిందని వినికిడి. ఆ తర్వాత శాటిలైట్ హక్కుల కోసం జీ తెలుగు రూ.3 కోట్లు చెల్లించిందని సమాచారం. ఆడియో రైట్స్ కు రూ.2.50 కోట్లు వచ్చాయని తెలుస్తోంది. దీంతో నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా మేకర్స్ రూ.22.5 కోట్లు అందుకున్నారట. అయితే నారీ నారీ నడుమ మురారి మూవీకి పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురుస్తుంది. సంక్రాంతి సీజన్ కాబట్టి.. సినిమా క్లిక్ అయితే మంచి లాభాలు అందుకోనున్నారు మేకర్స్. ఎందుకంటే టాక్ తో సంబంధం లేకుండా పొంగల్ సీజన్ లో వసూళ్లు వస్తాయి. అలాంటిది సినిమా హిట్ అయితే ఇంకా చెప్పనక్కర్లేదు.ఇక సినిమా విషయానికొస్తే.. రామ్

